

ప్రజలకు ప్రభుత్వాలు.. విద్య, వైద్యం, న్యాయం తప్ప ఏది ఉచితంగా ఇవ్వొద్దు.. ఉచితాలు ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి..

- వాజ్‌పేయి

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 88 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (03-04-2022) | పేజీలు : 10

# బాదుడే.. బాదుడు..!

## పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం రద్దు చేయాలని జనసేన నిరసన

: తూర్పు గోదావరి జిల్లాలో :



: నెల్లూరు జిల్లాలో :







: అనంతపురం జిల్లాలో :






: విశాఖపట్నం జిల్లాలో :




: చిత్తూరు జిల్లాలో :



: చిత్తూరు జిల్లాలో :




: కర్నూలు జిల్లాలో :



: విజయనగరం జిల్లాలో :




: గుంటూరు జిల్లాలో :




: కృష్ణా జిల్లాలో :




: ప్రకాశం జిల్లాలో :




: పశ్చిమ గోదావరి జిల్లాలో :




: కడప జిల్లాలో :



# జనసేన షణ్ముఖ వ్యూహాం - భవిష్యత్తుకి భరోసా




2022లో జరిగిన ఆవిర్భావ సభకి వ్యక్తిగత కారణాల వల్ల రాలేకపోయినప్పటికీ, 2019 రాజమండ్రిలో జరిగిన ఆవిర్భావ సభకి వెళ్లే అదృష్టం దక్కింది. ఆ రోజు మేనిఫెస్టోని ప్రకటిస్తూ పవన్ కళ్యాణ్ చెప్పిన ఒక వాక్యం ఇంకా కదులుతోంది. Entire manifesto, we are declaring a war on unemployment. మేము నిరుద్యోగం మీద యుద్ధం ప్రకటిస్తున్నానని చెప్పటం జరిగింది. 2024 ఎన్నికలకి వెళ్ళబోతూ కూడా ఇప్పుడు మళ్ళీ నిరుద్యోగం మీద చేస్తున్న యుద్ధాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి. 2014 నుండి కూడా నా ఆలోచన ఒకటే, కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ఒక ఎన్నిక రాష్ట్ర సమస్య మీద జరిగిన కూడా కనీసం తర్వాత ఎన్నికలైనా, జిల్లా స్థాయి సమస్యల మీద జరగాలి. అంటే రాష్ట్ర స్థాయి సమస్యలు పరిష్కరించగలగాలి. కానీ చూస్కుంటే ఈ టీడీపీ, వైసీపీ ఉన్నన్ని రోజులు మనం రాష్ట్ర స్థాయి సమస్యల మీద మాత్రమే యుద్ధం చేసే పరిస్థితులు కల్పిస్తున్నారు. టీడీపీ హచంలో ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగాయో మా హయంలో కూడా అన్నే జరిగాయి అని చెప్పి వాళ్ళకి మాకు తేడా లేదు. మేము వచ్చాక రాష్టాన్ని ముందుకు తీస్కెళ్ళలేదని చెప్పుకుంటున్న మంత్రులకి ధన్యవాదములు.

జనసేన షణ్ముఖ వ్యూహానికి వస్తే ముఖ్యంగా ఈ 6 విషయాలపై దృష్టి సారించింది అని చెప్పచ్చు. 1. ప్రజలు 2. అభివృద్ధి 3. సంక్షేమం 4. పర్యావరణం 5. పార్టీ 6. రాజకీయాలు. 2024 మాత్రమే కాదు రాబోయే ఏ ఎన్నికలు అయినా ఈ 6 అంశాలపై ఎన్నికలకు వెళ్లగలిగేంత సత్తా ఉన్న అంశాలను జనసేన ఎన్నుకుంది. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. రాష్టంలో బతకగలం అనే భరోసా ఇవ్వగలగాలి. సొంత ఊర్లు వదిలి ఎక్కడెక్కడో వలస ఉంటున్న ప్రజలను తిరిగి సొంత ఊర్ల లో బతకగలిగే మార్గం చూపించాలి. ప్రజలు సంతోషాలతో, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుతూ జీవించ గలిగే స్థాయి కల్పించాలి. ఏ పార్టీ కి అయినా కూడా ప్రజల సుఖ సంతోషాలు ముఖ్యం. అలాంటి ప్రజలకోసం వారికీ సుపరిపాలన అందించటానికి జనసేన తన లక్ష్యాన్ని నిర్ణయించుకుంది. రాష్ట్రాన్ని అప్పులేని దిశగా పయనింప చేయటమే తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కూడా అప్పులు తీసుకొచ్చి వాటిని తమ జేబులలో నింపుకుంటున్నాయి. ఆలా కాకుండా, ఆర్ధిక నిబద్దత కలిగి ఉత్పాదక శక్తి పెంచటానికి అవసరమయ్యే ఖర్చు ఎక్కువగా పెట్టవలిసి ఉంటుంది. అలాంటి ప్రయత్నంలో భాగమే ఏటా లక్ష మందికి 5 లక్షల వరకు యువ తకు సమకూర్చి, ఎవరైతే నలుగురికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వగలిగిన వాళ్ళు ఉన్నారో వారికీ అవసరమైన మూల ధనం చేకూర్చటం ద్వారా 5 సంవత్సరాల కాలంలో, కనీసం ప్రతి ఒక్కరు నలుగురికి ఉద్యోగం ఇచ్చినా సుమారు 20 - 25 లక్షల కుటుంబాలు తమ కాళ్ళ మీద తాము నిలబడగలిగే అవకాశం కల్పిస్తున్నారు.

రాష్ట్రంలో ప్రజలను కులాలుగా మతాలుగా విడకొట్టే ఈ సాంప్రదాయ రాజకీయ పార్టీలు, కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎంత మందికి రుణాలు ఇప్పించగలిగారు. కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి, ఆ నిధులను తినటంలోనే సమయం అంతా అయిపొయింది. ఈ పథకం ద్వారా సంవత్సరానికి అయ్యే ఖర్చు 10 వేల కోట్లు. రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ఆంధ్రలో 10 వేల కోట్ల ఖర్చు పెట్టి దాదాపు 25 లక్షల కుటుంబాలను ఎందుకు ముందుకు నడిపించలేకపోయారు? అమరావతి రాజధానిగా వైజాగ్‌ని విశ్వ నగరంగా రూపొందించి విజయవాడ, తిరుపతిని మహా నగరాలుగా నిర్మిస్తూ, పెట్టుబడులు పెట్టాలనుకునే వారికీ ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేసేట్టు, నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకొస్తారు. ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకోటానికి ప్రపంచ పటంలో మన గుర్తింపు ఉండాలి. అదే విధంగా జాతీయ అంతర్జాతీయ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే దానికి తగ్గ మౌలిక సదుపాయాలు ఉండాలి. హొటళ్లు రావాలి, రోడ్లు వేయాలి, తగిన నీరు అందించ ̆గలగాలి, పెద్ద పెద్ద భవనాలు నిర్మించగలగాలి అదే విధంగా ప్రతికూల పరిస్థితులను తట్టుకునేట్టు ఉండాలి. ఇన్ని రకాలైన సదుపాయాలు చెయ్యగలిగితే అప్పుడు వైజా గ్ ఒక విశ్వ నగరంగా తయారు అవుతుంది. నా కొడుకు హైదరాబాదులో ఉన్నాడు, లేకపోతే చెన్నైలో ఉన్నాడు, లేకపోతే బెంగళూరులో ఉన్నాడు అని ఇంకెన్నాళ్లు చెప్పు కుంటాం. నా కొడుకు మన రాష్ట్రంలో పని చేస్తున్నాడు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాడు అని చెప్పుకోవాలా వద్దా? అదే విధంగా తప్పుల నుండి నేర్చుకోవాలి. జన సేన అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉంది. కేవలం రాష్టం మొత్తం కలిసి ఒకటే ప్రాంతాన్ని అభివృద్ధి చేసే పరి స్థితిలో ఆంధ్ర లేదు. అమరావతి రాజధానిగా అలాగే విజ యవాడ తిరుపతి మహా నగరాలుగా తీర్చిదిద్దాల్సిన అవస రం ఉంది. టయర్ 2 నగరాలు ఎంతగా పెంచగలిగితే అంతా జీవన ప్రమాణాలు ప్రజలకు పెరుగుతాయి. రాష్టం ముందుకు వెళ్తుంది అంతే కాకుండా సదుపా యాలు అందుబాటులోకి వస్తాయి. కార్పొరేట్ ఆఫీసులకు మాత్రమే పరిమితం కాకుండా అనేక పరిశ్రమలకు టయర్ 2 నగరాలు ఎంతో అవసరం. ఆ విధంగా వికేం ద్రీకరణ ప్రోత్సహిస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికీ సమాన న్యాయం చేయగలగాలి. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో ఈ రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి సాధించాయి. ఏ విధ మైన నగరాలను ఏర్పాటు చేయలేదు. కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించలేదు. మూడు రాజధానుల పేరు తో భూ కబ్జాలు చేసి రాష్ట్రాన్ని దోచుకున్నాయి. అంతే కానీ అభివృద్ధి వికేంద్రీకరణ జరిగిందా లేదు. అభివృద్ధి అంతా 2 కుటుంబాలకు మాత్రమే జరిగింది. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు పెట్టాల్సిన అవసరంలేదు. కేంద్ర ప్రభుత్వంలోని అనేక పథకాల ద్వారా రాష్ట్రానికి నిధులు సంపాదించాలి. దాని ద్వారా రాష్ట్ర బడ్జెట్ మీద పడే భారం తగ్గుతుంది.

పవన్ కళ్యాణ్ ఎప్పుడు చెప్తూనే ఉంటారు అభివృద్ధి అనేది ఎప్పుడు విద్వంసంతో కూడుకున్నది అని. అదే విధంగా నూతన పారిశ్రామిక విధానం ద్వారా జరిగే విద్వాంసానికి రాష్ట్ర ప్రజల అభివృద్ధి మాత్రమే లక్ష్యంగా, కాలుష్యం నివారించే విధంగా కచ్చితమైన విధానంతో ముందుకు వెళ్తుంది. దేశంలో అన్నం పెట్టే రైతు ఎప్పుడు వెనకపడే ఉంటాడు. దళారుల చేతుల్లో భూస్వాముల చేతిలో నలిగి పోతూనే ఉన్నాడు. పంటకి సరైన ధర దొరక్క, పంటని నిల్వ చేస్కునే గోడౌన్ లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి రైతులకు, స్వతహాగా రైతు అయిన పవన్ కళ్యాణ్ ఆంధ్రాలో వ్యవసాయం లాభసాటి గా చెయ్యటమే లక్ష్యంగా పని చెయ్యబోతున్నారు. మద్దతు ధర తగ్గకుండా ఉండేలా, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి, పంట కాల్వలు కానీ, మినీ రిజర్వాయిర్లను ఆధునీ కరించి వారికీ అండగా ఉండటమే కాకుండా, సమస్యల పైనా లోతున విశ్లేషణ జరిపి అవసరమైన నూతన నిర్ణ యాలు తీసుకుంటారు. రాయలసీమ ఎప్పటినుండో వెనక్కి నెట్టి వేయబడిన ప్రాంతంగా ఉంది. మౌలిక సదుపా యాలలో కానీ తగిన అవకాశాలలో కానీ వెనకబడి ఉంది. అలాంటి రాయలసీమని ముందుకు తీసుకెళ్లేవిధంగా, రాజధానిని త్యాగం చేసిన కర్నూల్ ని గౌరవిస్తూ, రాష్ట్రా నికి ఎంతో పేరు తెచ్చిన దామోదరం సంజీవయ్య కర్నూల్ జిల్లాగా మారుస్తూ, రాయలసీమ నుండి వలస వెళ్లిపో యిన యువ తని మళ్ళీ రాయలసీమలో బతకగలిగేలా తీసుకోవా ల్సిన అన్ని విధానాలు తీసుకునేలా ముందుకు జనసేన సాగుతుంది.

## ఎడిటోరియల్

పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే విధంగా, గత రెండు ప్రభుత్వాల ఇసుక విధానాలతో విసిగిపోయిన ప్రజలకు, తెల్ల రేషన్ కార్డు ఉన్న అర్హులందరికీ ఇసుక ఉచితంగా ఇవ్వటం జరుగుతుంది. అది మాత్రమే కాకుండా అదనపు గదుల నిర్మాణానికి అవసరమైన ఇసుక కూడా అందించటం జరుగుతుంది. జాబ్ కేలండర్ లేని ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రం లో ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చెయ్యటమే కాకుండా, వారం రోజుల్లో రద్దు చేస్తా అని చెప్పి 3 ఏళ్ళు అవుతున్న రద్దు చేయని సీపీస్ విధానాన్ని రద్దు చేసి, వేతన సవరణ కూడా ప్రభుత్వ ఉద్యోగులకు చేయటం జరుగుతుంది.

మినీ మేనిఫెస్టోను చాలా అద్భుతంగా రూపొందించి, రాష్ట్రంలోని అన్ని వర్గాల, ప్రాంతాల ఆకాంక్షలను గుర్తిస్తూ, "మన ఆంధ్ర ప్రదేశ్ - మన ఉద్యోగం" నినాదంతో ప్రపంచంలో ఏ మూల ఉన్నప్పటికీ తిరిగి సొంత రాష్ట్రానికి వచ్చి కుటుంబాన్ని పోషించగలిగే స్థాయి రాష్ట్రాన్ని తీసుకెళ్లాలనే లక్ష్యంతో జనసేన పని చేస్తోంది. అంతే కాక ఏ ఒక్క రంగాన్ని కూడా నిర్లక్ష్యం చెయ్యకుండా, వ్యవసాయానికి కానీ, పరిశ్రమలకి కానీ, సేవా రంగానికి కానీ తగిన తోడ్పాటు అందిస్తూ, ఆర్ధిక నిబద్దతతో కూడిన ఆర్ధిక ప్రగతికి జనసేన పాటుపడుతుంది. ఇదంతా కూడా రాష్ట్ర బడ్జెట్లో సగ భాగం కూడా లేదు. చెయ్యలేని హామీలు కానీ, బడ్జెట్ ని దాటి పోయే హామీలు కానీ జనసేన ఇవ్వదు. విజన్ ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్. పరిపాలన చేపట్టడంలో పరిణితి చూపెట్టాడు. ఏ వర్గాన్ని కానీ, ఏ ప్రాంతాన్ని కానీ, ఏ రంగాన్ని కానీ వదిలెయ్యకుండా, రాష్ట్ర సర్వ ముఖ అభివృద్ధికి ప్రతి రూపమే ఈ మినీ మేనిఫెస్టో. ఈ మేనిఫెస్టో ని అమలు జరిపితే ఖచ్చితంగా మరో 10 సంవత్సరాలలో ఆంధ్ర చెప్పు కోతగ్గ పురోగతి చూడగల్గుతుంది. దానికి మనం చేయ్యగలిగింది ఒక్కటే, ఓటు అనే ఆయుధాన్ని బలంగా బాలట్ బాక్స్‌పై గుద్ది 2024లో జనసేన ప్రభుత్వన్ని స్థాపించటమే.

Manifesto అంటే its a promise

#Written By
ట్విట్టర్ : @vss_ramesh

# కౌలు రైతుల కుటుంబాలకు జనసేన అండ

**అమరావతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కౌలు రైతుల ఆత్మహత్యలు భారీగా పెరిగాయని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలిపారు. అధికారంలోకి వస్తే ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలు రైతు కుటుంబానికి రూ.7 లక్షల నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చి.. ఇవాళ ఆ హామీని ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదట ఏడాది తూతూ మంత్రంగా సాయం చేసి గత రెండేళ్లుగా ముఖం చాటేసిందని స్పష్టం చేశారు. చనిపోయిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, వారికి కొంతైనా ఊరటనివ్వాలనే ఉద్దేశంతో ప్రతి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉగాది పూజలనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగు, ఆనందం రావాలనే కోరుకునే రోజు. కానీ కౌలు రైతుల ఆత్మహత్యల గురించి వింటే బాధనిపిస్తోంది. పోరాట యాత్ర, మండపేట పర్యటన, కాకినాడ రైతు సౌభాగ్య దీక్షల్లో, నివర్ తుపాన్ సమయంలో స్వయంగా కౌలు రైతులతో మాట్లాడాను. వారు పడుతున్న బాధలు విని కన్నీరు వచ్చింది. వాళ్లు సాగు చేయడానికి సొంతభూమి లేకపోయినా%% ఈ రోజు మనం తినే 80 శాతం తిండి కౌలు రైతు కష్టం, శ్రమ నుంచి వచ్చిందే. ఈ రోజు మన రాష్ట్రాన్ని అన్నపూర్ణ అంటున్నామంటే దానికి కారణం కౌలు రైతే. వాళ్లు కష్టపడి మన కడుపు నింపినందుకు వాళ్లకు మనమిచ్చే బహుమతి 3 వేల చావులు.

**మిల్లర్లు.. దళారులు లాభపడుతున్నారు**

భూములను కౌలుకు తీసుకొని, ఎరువుల నుంచి విత్తనాల వరకు అప్పులు చేసి వ్యవసాయం చేస్తే కనీసం పండిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే



పరిస్థితి లేదు. చేసిన అప్పులు తీర్చడానికి, భార్య, పిల్లల కడుపు నింపడానికి నిస్సహాయ స్థితిలో పండిన పంటను నష్టానికి అమ్ముకుంటున్నాడు. రైతు దగ్గర నుంచి మిల్లర్లు, దళారులు ధాన్యం బస్తా రూ.700కు కొని, దానిని రూ. 1400కు అమ్ముకొని లాభం చేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో అధికారిక అంచనాల ప్రకారం రూ. 16 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కానీ అనధికారికంగా దానికి రెండింతలు అంటే దాదాపు 45 లక్షల మంది కౌలు రైతులు తమ శ్రమను ధారపోస్తే ఈ రోజు ప్రతి ఒక్కరం ఒక ముద్ద తింటున్నాం.

**- బాధిత కుటుంబాలకు పరామర్శ కూడా లేదు**

సమాచార హక్కు చట్టం కింద సేకరించిన వివరాల ప్రకారం ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు 80 మంది.. అనంతపురం, కర్నూలు జిల్లాలో 150 మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలను పరామర్శించడానికి అధికార పార్టీ నుంచి ఒక్కరు కూడా వెళ్లలేదు. మనం ఏదైనా మాట్లాడితే మన మీద విరుచుకుపడతారు తప్ప రైతుకు అండగా నిలబడటానికి మాత్రం ముందుకు రారు. రైతు ఆత్మహత్యకు పాల్పడితే ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రతి జిల్లా కలెక్టర్ దగ్గర రూ. కోటి నిధి ఉంటుంది. అయినా ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదు.

**- నష్టపరిహారం ఇచ్చే వరకు పోరాటం ఆగదు**

ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతుల కుటుంబాలకు జనసేన అండగా ఉంటుంది. వారికి కొంతైనా ఊరట ఇవ్వాలనే ఉద్దేశంతో ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు జనసేన పక్షాన రూ. లక్ష ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించాం. సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ప్రకారం ఆత్మహత్యలకు పాల్పడ్డ ప్రతి కౌలు రైతు కుటుంబాన్ని నేనే వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందిస్తాను. లక్ష రూపాయలు సాయం చాలా చిన్నదే అవ్వొచ్చు కానీ అన్నం పెట్టే రైతు కన్నీరు పెట్టకూడదు. మనమంతా ఉగాది పండగ జరుపుకొంటుంటే మీరు కన్నీరుపెడితే అది ఉగాది అవ్వదు. కౌలు రైతు కుటుంబాలు బాగుండాలి, వారికి భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఆర్థిక సాయం అందిస్తున్నాం. కౌలు రైతులకు మేమంతా అండగా ఉంటాం. మీరు ఎలాంటి ఆత్మహత్యలకు పాల్పడొద్దు. ఈ ఉగాది మీ కుటుంబాలకు ఎంతో కొంత ఊరట ఇవ్వాలని కోరుకుంటున్నాను. అలాగే భూ అధీకృత సాగుదారు చట్టం–2011 లోపభూయిష్టంగా ఉందని చెబుతూ వైసీపీ ప్రభుత్వం 2019 పంట సాగుదారు హక్కు చట్టం తీసుకు వచ్చింది. ఈ చట్టం మరింత లోపభూయిష్టంగా మారింది. ఈ చట్ట ప్రకారం కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు ఇవ్వాలి. ఈ కార్డులు పొందాలంటే 11 నెలలకు సంబంధించిన కౌలు ఒప్పంద పత్రాలపై భూ యజమానులు సంతకాలు చేయాలి. భూ యజమానులు సంతకాలు చేయకపోవడంతో కౌలు రైతులకు కష్టాలు మరింత పెరిగాయి. ఈ చట్టాన్ని మార్చే విధంగా, ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందేలా జనసేన పార్టీ పోరాటం చేస్తుందని" అన్నారు.

# ఏపీని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దే

**ఒంగోలు జనసేన వీరమహిళలు**



**ఒంగోలు, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన పాదయాత్రలో ఆంధ్రరాష్ట్ర ఆడపడుచులకు మద్యపాన నిషేధం చేస్తాను అని చెప్పి ఇప్పుడు అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిది. దీనిలో భాగంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాల మేరకు ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ వద్ద వీర మహిళలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్ మాట్లాడుతూ పాదయాత్రలో మద్యం నిషేధం చేస్తానని మాయ మాటలు చెప్పి ఇప్పుడు మద్యం అమ్ముకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని, అధిక ధరలకు మద్యం అమ్ముకుంటున్న ఈ ముఖ్యమంత్రి వల్ల కుటుంబాలు గుల్లఅవుతున్నాయని, ఇప్పటికైనా పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం మద్యనిషేధం చేయాలని లేనిపక్షంలో జనసేన వీర మహిళ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. అలాగే రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి అరుణ రాయపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీసారా ఏరులై పారిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుంది. అధిక ధరలకు మద్యం కొనలేక కల్తీ సారాకు బానిసై ఇటీవల రాష్ట్రంలో జంగారెడ్డిగూడెంలో 24 మంది చనిపోవడం వాటినీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సహజ మరణాలు అని చెప్పడం సిగ్గుచేటు అని, ఇచ్చిన హామీ ప్రకారం మద్యనిషేధం చేసి కల్తీసారాను అరికట్టాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం అవుతామని తెలియజేశారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల మాట్లాడుతూ మద్యం అమ్ముకుంటూ ధనార్జనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందని, కల్తీసారాను అరికట్టడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, రానున్న ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర మహిళలందరూ ముక్తకంఠంతో ఈ ప్రభుత్వాని బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధమయ్యారన్నారు. ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల మాట్లాడుతూ అధిక ధరలకు మద్యం అమ్ముతూ జగన్ రెడ్డి ప్రభుత్వం కుటుంబాలను గుల్ల చేస్తుందని, అధిక ధరలకు మద్యం కొనలేక శానిటైజర్ తాగి మరణాలు సంభవించాయన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం మద్యనిషేధం చేసి మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో వీర మహిళల ఆధ్వర్యంలో ఉధృతమైన ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్య దర్శి రాయని రమేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్, ఆర్ కె నాయుడు ముత్యాల, పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు మనోజ్ రాయల్స్, నరేంద్ర వేంప, సుధాకర్, చంగలశెట్టి, గోవింద్, కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఉష, ఆకుపాటి ఉష, 38వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు అలా నారాయణ, 25వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పోకల నరేంద్ర, చీమకుర్తి మండల జనసేన నాయకులు ముత్యాల సురేష్, జనసేన నాయకులు చక్క శబరినాథ్, తోట రాజ్ కుమార్, శాలు, శ్రీను, అవినాష్ నాయుడు, గోపిశెట్టి వెంకటేష్, నవీన్ నాయుడు, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## నారీస్వరం

# విద్యుత్తు చార్జీల "బాదుడు"

నాడు ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా విద్యుత్తు చార్జీలను " బాదుడే బాదుడు" అని చెప్పిన నేటి ముఖ్యమంత్రి నేడు సామాన్యుని వెన్ను విరిగేలా బాదటంలో కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. "ఏరు దాటే దాకా ఓడ మల్లయ్య ఏరు దాటాక బోడి మల్లయ్య" అన్నట్లు ఓట్లు వేసి గెలిపించిన ఓటరు మహాశయులు ఇప్పుడు లెక్కలో లేరు. అంతా నా ఇష్టం అన్నట్లు ప్రభుత్వం తీసుకొనే ప్రతి నిర్ణయంతో జనం బేజారు అవుతు న్నారు. గెలవటానికి వేసిన ఎన్నికల రాజకీయ ఎత్తుగడల ముందు గెలిపించిన ప్రజలు చిత్తుగా ఓడిపోయారు. ఎన్నికల ముందు సామాన్య ఓటరును ఆకట్టుకునేలా వాగ్దానాలు ఇబ్బడిముబ్బడిగా చేసి అధికారం వచ్చాక సామాన్యునిపై మోయలేని భారం మోపటం అధికారం చేపట్టిన రాజకీయ పార్టీలకు ఆనవాయితీగా మారిపోయింది. ప్రతి పక్షంలో ఉండి పలికిన చిలక పలుకులు, సూక్తి ముక్తావళి అధికార పక్షంగా మారాక జివోల పేరుతో జీరోగా మారిపోయాయి. ఓ వైపు నిత్యావసరాల ధరలు, ఎన్నో కొత్త రకాల పన్నులు చాలవు అని విద్యుత్తు చార్జీలు భారీగా పెంచి ఈ నెల నుండి కొత్త టారీఫ్ లు అమలు అవుతాయని చెప్పటం సామాన్యులకు షాక్ ఇచ్చినట్లే. ఓ వైపు వేసవికాలంలో విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉండే ఈ సమయంలో హఠాత్తుగా చార్జీలు పెంచి కొత్త టారీఫ్ లు ప్రకటించటం ప్రజల అవసరాలను ధరలు పెంచే అవకాశంగా మార్చుకున్నారు. ప్రజలకు అనుకూలంగా వ్యవహరించాల్సింది పోయి ధరలు పెంచి దాదాపు 1400 కోట్ల భారం జనంపై వేస్తున్నారు. సర్దుబాటు చార్జీలు (ట్రూ అప్) 3900 కోట్లు వాయిదాల పద్దతిలో వసూలు చేయనున్నారు. ఆగష్టు నుంచి పెంచుతాం అని చెప్పి అర్థాంతరంగా 4 నెలలు ముందుగానే అదనపు చార్జీలు ఈ నెల నుండి వసూలు చేయాలని నిర్ణయించారు. వినోదం పేదవాడికి అందించాలని సినిమా టిక్కెట్ల ధరలు తగ్గించిన ప్రభుత్వానికి నిరంతర వినియోగం ఉండే విద్యుత్తు చార్జీలను పెంచటం ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియచేస్తుంది.

ఏ ఇతర రాష్ట్రాలలో లేనంతగా విద్యుత్తు చార్జీలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిదే. అదనపు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, అపరాధ రుసుముల పేరిట వసూలు చేస్తూ సామాన్యున్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక్క సామాన్యుడు మాత్రమే కాదు అన్ని రకాల వినియోగదారులపై ఈ అదనపు చార్జీల భారం అధికంగా ఉండనున్నది. రెండు లైట్లు, ఫ్యాన్లు, టి వి, ఫోన్ వాడకం లేని కుటుంబాలు నేడు అరుదు. కనీస విద్యుత్తు వినియోగం 150 – 200 యూనిట్లు ఉంటుంది. ప్రస్తుతం 200 యూనిట్లకు ఒక యూనిట్ ధర 4.43 చొప్పున చార్జీలు ఉన్నాయి ఒక్కసారిగా యూనిట్ ధర 1.57 పెంచారు. గృహ వినియోగదారులను 6 కేటగిరీలుగా చేసి కొత్త ధరలను నిర్ణయించారు.

ఒకప్పుడు ఓట్ల కోసం 200 యూనిట్లు పేదవారికి ఉచితంగా ఇస్తామని చెప్పి ఇప్పుడు పేదవారు 30 యూనిట్లు లోపు విద్యుత్తు వాడితే యూనిట్ కి 45 పైసలు, 31–75 యూనిట్లకు 91 పైసలు, 76–125 యూనిట్లకు 1.40 పైసలు, 126–225 యూనిట్లకు 1.57 పైసలు, 226–400 యూనిట్ల కు 1.16 పైసలు, 400 యూనిట్లు దాటి వినియోగించే వారికి 0.55 పైసలు చొప్పున విద్యుత్తు చార్జీలు పెంచటం ఏరు దాటాక తెప్ప తగలెయ్యటం లాంటిదే. విద్యుత్ వినియోగం పెరిగితే టారిఫ్ మారిపోతుంది టారిఫ్ మారితే యూనిట్ ధర పెరుగుతుంది. ఎటు చూసినా కాయా కష్టం చేసి కడుపు నింపుకొనే పేదవాడికే భారం ఎక్కువ. పేదవారి అత్తెసరు ఆదాయం మీద పన్నులు, ధరల పేరుతో అదనపు భారాన్ని మోపుతున్నారు.

మన రాష్ట్రంలో APEPDCL, APCPDCL, APSPDCL సంస్థల ద్వారా సరఫరా చేస్తున్న విద్యుత్ వినియోగం ద్వారా రావాల్సిన ఆదాయానికి ఇప్పటి ధరల మధ్య తేడా వలన 10 వేల కోట్ల లోటు ఏర్పడింది. గృహ విద్యుత్ వినియోగదారుల టారిఫ్ మార్పు చేస్తే కొంత లోటు భర్తీ అవుతుందని డిస్కమ్‌ల నుండి 890 కోట్ల గాను ప్రతిపాదనలు వస్తే APERC [Andhra Pradesh Electricity Regulatory Commission] ద్వారా 1400 కోట్లు వసూలు చేయనున్నారు. వ్యవసాయానికి సాయంగా ఇచ్చే రాయితీ ప్రభుత్వమే చెల్లించాల్సి ఉంటుంది. ఇవి మిగతా సర్దుబాటు ఖర్చులు (True up charges)గా 36 వాయిదాల్లో వసూలు చేయాలని ప్రతిపాదనలు. కానీ, 18 నెలల్లో వసూలు చేయనున్నారు.

**మోసపూరిత ఎన్నికల హామీలు**

ఆర్థిక భారం పెంచిన విద్యుత్తు చార్జీలు ప్రజల గోడు పట్టని ప్రభుత్వ నిర్ణయాలు అంధకారంలోకి 5 కోట్ల ఆంధ్రుల జీవితాలు.

– టీం నారీస్వరం

# బాదుడే.. బాదుడు..!

## పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని జనసేన నిరసన

**నెల్లూరు జిల్లాలో :**

కష్టకాలంలో ప్రజలను ఇబ్బంది పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గం అంటూ జనసేన పార్టీ తరఫున జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గునుకుల కిషోర్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ బిల్లులను తగ్గిస్తామంటూ, నిరుపేదలకు, ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామంటూ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడా హామీలను నిలబెట్టుకోకపోవడమే కాకుండా విపరీతంగా విద్యుత్ ఛార్జీలను పెంచడాన్ని జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వివిధ నియోజక వర్గాల నాయకులు మాట్లాడుతూ కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియచేసారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందించాలని ఇచ్చిన పిలుపు మేరకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నెల్లూరు జిల్లా జనసేన నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో పెరిగిన విద్యుత్ ఛార్జీల అంశంలో "బాదుడే... బాదుడు" అంటూ వ్యాఖ్యానించిన అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుని ఏ రకమైన బాదుడుతో పోల్చుకోవాలో కూడా తెలియట్లేదని వారు అన్నారు. ఏడాది క్రితం విద్యుత్ ధరల స్లాబుల్లో మతలబులు సృష్టించి, ట్రూ అప్ ఛార్జీల పేరుతో బాదిన బాదుడుని ప్రజలు మరిచిపోకముందే ఇప్పుడు మరోసారి విద్యుత్ ఛార్జీల పెంపు బాదుడుకు ఈ ప్రభుత్వం సిద్ధమవడం గర్హ నీయమని అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జీల పెంపుతో 1400 కోట్లు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో సుమారు 3000 కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మన నెల్లూరు జిల్లాలో ప్రజలపై సుమారు 300 కోట్ల రూపాయల పైగానే భారం పడనుందని, ఇప్పటికే చెత్త పన్ను, ఆస్తి పన్ను, పెట్రోల్ పై వ్యాట్ బాదుడు, అధిక మద్యం ధరలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలను విద్యుత్ ఛార్జీల పెంపుతో మరింతగా దోచుకునేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందని, దీన్ని ఓ హేయమైన చర్యగా భావిస్తున్నామని, విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోకుంటే జనసేన పార్టీ తరఫున, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తీవ్ర స్థాయి ఉద్యమాన్ని చేపడతామని వారు తెలియచేసారు. 2024 లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రం కష్టాల నుండి గట్టెక్కుతుందని వారు తెలియచేసారు.

**ప్రకాశం జిల్లాలో :**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో పెంచిన విద్యుత్ ఛార్జిలకు నిరసనగా అద్దంకి బస్టాండ్ నుండి ర్యాలీ వెళ్ళి అధికారులు అందుబాటులో లేకపోవటం వలన కలెక్టర్ ఆఫీస్ లో ఏఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ గారు మాట్లాడుతూ ముద్దులు పెట్టుకుంటూ రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దుతున్నారన్నారు. తాజాగా జగనన్న కరెంట్ షాక్ రత్నంతో ప్రజల నెత్తిన భారీగా చార్జీలు పెంచి భాదడని జిల్లా అధ్యక్షులు రియాజ్ గారు విమర్శించారు. ఇసుక బాదుడు, మద్యం బాదుడు, చెత్త పన్ను బాదుడు, ఆస్తి పన్ను, పాత ఇళ్లపై కొత్తగా ఓటీఎస్ బాదుడు! రైతులపై నీటి పన్ను బాదుడు, నిత్యావసర వస్తువులపై బాదుడు, ఇప్పుడు కరెంటు ఛార్జీలపై బాదుడు.. ముఖ్యమంత్రి జగన్ ప్రజలని దోచుకుంటున్నారని విమర్శించారు. పెంచిన కరెంటు చార్జీలలో పేద, మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన భారపడిందని, అసలే రాష్ట్రంలోకి కొత్త పరిశ్రమలు రావడం లేదని, పెంచిన కరెంట్ చార్జీల తో ఉన్న పరిశ్రమలు మూత పడేలా వున్నాయా.. దీనితో పనిచేసుకునే వారు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రెండు వందల ఉచిత విద్యుత్ హామీ ఏమైంది అని విమర్శించారు. రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసిన పాపానికి ఇళ్లలో ఫ్యాన్లు తిరగని పరిస్థితి రాష్ట్ర ప్రజలకు దాపురించింది.. విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు. ఒకవైపు పన్నులు పెంచారు. మరోవైపు విద్యుత్ చార్జీలు పెంచారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి? పాదయాత్రలో ఎన్నికలకు ముందు రైతులకు నిరంతరాయంగా 9 గంటలు నాణ్యమైన కరెంటు ఇస్తామని చెప్పారు ఇప్పుడు ఇస్తున్నారా లో వోల్టేజ్ ప్రాబ్లం వల్ల రైతులు మోటార్లు కాలిపోయి అనేక ఇబ్బందులు పడుతూ అదనపు భారం రైతుల మీద పడుతుంది. గృహ అవసరాలకు కూడా సక్రమంగా కరెంటు ఇవ్వట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాదాపు 5 లక్షల కోట్లు అప్పు చేసింది.. అప్పు చేసిన డబ్బంతా ఎక్కడికి వెళ్తుంది?ఎందుకు మరలా అదనంగా విద్యుత్ చార్జీలు పెంచుతున్నారు. తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున ప్రజల తరపున ఉద్యమం చేస్తామన్నారు.

**అనంతపురంలో :**

విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించడానికి వస్తుంటే కార్యాలయం లోపలికి వెళ్లనివ్వకుండా బయటే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని మా నిరసన తెలియజేస్తుంటే మమ్మల్ని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. జగన్ పాదయాత్రలో ఉన్నప్పుడు పేదలకు 200 యూనిట్లు ఫ్రీ గా ఇస్తామని దానితో మూడు లైట్ లో రెండు ఫ్యాన్లు 16 గంటల పాటు టివి ఉచితంగా చూసుకోవచ్చుని ఇచ్చిన హామీ ఏమైందని దయ్యబట్టారు. కరోనా కష్ట కాలంలో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ప్రజలకు ఉగాది కానుకగా 1400 కోట్ల విద్యుత్ భారం ట్రూ అప్ కింద 3 వేల కోట్ల రూపాయల భారం వేయటం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, పచ్చిబోట్ల పద్మ, జిల్లా సంయుక్త కార్యదర్శి జయమ్మ, వీరమహిళలు రూప, జక్కిరెడ్డి పద్మావతి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ లు, జిల్లా కమిటీ సభ్యులను, నగర కమిటీ సభ్యులను మండల అధ్యక్షులను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి 1 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**కడపలో :**

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ జనసేన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కడప కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధ్వాన్న కరెంట్ బిల్లు ముట్టుకొంటే షాక్ తగులుతుంది 500 రూపాయల బిల్లు వస్తే పేదవారు ఎలా కట్టగలరు అన్న జగన్ రెడ్డి ఈరోజు సగటు పేద, మధ్య తరగతి వారి విద్యుత్ చార్జీలను 30% వరకు పెంచారు. ధనార్జనే ధ్యేయంగా వచ్చినట్లు వైసీపీ ప్రభుత్వం అనిపిస్తుంది. ఉదయాన్నే లేస్తే పన్ను విధిస్తారు. ఏ విధంగా ప్రజల నుంచి డబ్బులు లాగేసుకుంటారా అని ప్రజలు భయపడుతున్నారన్నారు.

**చిత్తూరులో :**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర, జిల్లా కార్యవర్గం మరియు వివిధ నియోజకవర్గాల ఇంచార్జులుతో కలసి చిత్తూరు కలెక్టరేట్ వద్ద నిరసనా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించే వరకు జనసేన ఉద్యమం తగ్గేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక చేతితో సహాయం చేసి, ఇంకో చేత్తో ప్రజల నుంచి పన్నుల రూపంలో దోచుకునే ముఖ్యమంత్రి గద్దె దిగడం ఖాయమని, ప్రజలే ఓడించే రోజులు దగ్గరలో ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఈ రాష్ట్రం రావణకాష్టం అయిందని, భారంతో ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు సుఖంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాలు అయినా సరే అభివృద్ధిలో మాత్రం శూన్యమని, ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే గడియలు ఆసన్నమయ్యాయని తెలిపారు.

**శ్రీకాకుళం జిల్లాలో :**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జనసేన నాయకులతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రాలు అందచేసిన జనసేన నాయకులు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రస్తుత ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో అప్పటి ప్రభుత్వాన్ని విద్యుత్ చార్జీలను, పెంచారని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఇష్టానుసారంగా పెంచి, పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గడిచిన కాలంలో ఈ రెండు పార్టీల పరిపాలనలో విసుగు చెందిన ప్రజలకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాత్రమే న్యాయం చేయగలరని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**కర్నూలు జిల్లాలో :**

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కర్నూలు నగరంలోని అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి జనసేన పార్టీ పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి చింతాసురేష్ బాబు మాట్లాడుతూ చార్జీలను విపరీతంగా పెంచి సామాన్య మధ్యతరగతి కుటుంబాల పై మోయలేని భారం మోపుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే పెరిగిన ధరలతో జనం అల్లాడిపోతున్నారు అని, దీనికితోడు విద్యుత్ చార్జీలు కూడా పెంచితే పేద ప్రజలు ఎలా భరిస్తారు అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవలే కరెంటు చార్జీల మోత మోగింది అని, పది రోజుల క్రితం తెలంగాణలో కరెంటు చార్జీలు భారీగా పెరిగాయి అని ఏపీలో కూడా విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేశారు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాలు కొనలేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెంచేశారన్నారు. చార్జీల మోత మోగిస్తుంటే.. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు వాత పెడుతున్నాయన్నారు.

**విజయనగరంలో :**

జనసేన అధినేత పిలుపు మేరకు, పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసి, కలెక్టరేట్ ముందు నిరసన తెలిపిన అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్‌కు జనసేన పార్టీ విజయనగరం నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల ముందు అధికారపక్షం చేస్తున్న తప్పులను ఎండగట్టిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇంకా ఎక్కువగా ప్రజలపై భారాన్ని మోపుతున్నారని, గతంలో ఆర్.టి.సి చార్జీలు బాదుడే బాదుడు అన్నారు. అంతకన్నా ఎక్కువ ఛార్జీలతో మరింత భాదారు. ఇలా ప్రజలు నిత్యం ఉపయోగించే అన్నిటిపైన రేట్ల భారాన్ని వేసి ప్రజల నడ్డి విరగ్గొట్టారు. ఈ కోవలోనే ఇప్పుడు కరెంటు చార్జీలు అత్యధికంగా పెంచేశారు. గతంలో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అని చెప్పి ఇప్పుడు ఇలా అర్థాంతరంగా చార్జీలు పెంచడం ప్రజల్ని మరోమారు మోసం చేయడమే అవుతుందని ప్రభుత్వంపై దుయ్యబట్టారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఖండిస్తూ అధినేత పిలుపు మేరకు అన్ని జిల్లాల కలక్టరేట్ ల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించి, కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించారు. అలాగే విజయనగరం జిల్లా కలెక్టర్ వద్ద జనసేన ప్రధాన కార్యదర్శి యశస్వి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు జనసేన అనేక మార్గాలలో తన నిరసన తెలియజేస్తుందని ప్రభుత్వం దిగివచ్చి పెంచిన కరంట్ చార్జీలు తగ్గించినంత వరకు జనసేన పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**గుంటూరులో :**

ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ.. పన్నుల పేరిట ప్రజలను దోపిడీ చేస్తున్న జగన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చునే అర్హత లేదని గాదె వెంకటేశ్వరరావు అన్నారు. పెంచిన కరెంట్ చార్జీలను నిరసిస్తూ.. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గుంటూరు పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రగా రాష్ట్ర నాయకులు, జనసైనికులతో కలసి కలెక్టరేట్ ముట్టడించారు. పేద, మధ్య తరగతి ప్రజలను దోచుకుంటూ ధనిక వర్గాలకు లబ్ది చేకూర్చేలా ముఖ్యమంత్రి చర్యలు ఉన్నాయని ప్రజలెవరు సంతోషంగా లేరన్నారు. ఇసుక బాదుడు, మద్యం బాదుడు, చెత్త పన్ను బాదుడు, ఆస్తి పన్ను, పాత ఇళ్లపై కొత్తగా ఓటీఎస్ బాదుడు! రైతులపై నీటి పన్ను బాదుడు, నిత్యావసర వస్తువులపై బాదుడు, ఇప్పుడు కరెంటుచార్జీలతో పేదల్ని దోచుకుంటున్నారని గాదె విమర్శించారు. ఆక్కమ్మ, చెల్లెమ్మ అంటూ రోడ్లు పట్టుకొని తిరిగి ఈరోజు వారికే పంగనామాలు పెట్టారని ఎద్దేవా చేశారు. ఫ్యాన్ కి ఓటేస్తే ఇప్పుడు ఇంట్లోఫ్యాన్ వేసుకునే పరిస్థితి లేదన్నారు. పాదయాత్రలో ముద్దులు పెట్టి ఇప్పుడు పన్నులతో గుద్దుతున్నాడని రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పోలీసులను అడ్డుబెట్టి జనసైనికులను అడ్డుకోలేరని.. రాష్ట్రంలో నియంతపరిపాలన నడుస్తుందని ..దీనిని అడ్డుకుంటామని చెప్పారు. అనంతరం కలెక్టరేట్ లో పెంచిన విద్యుత్ చార్జీలు తగించాలని వినతిపత్రాన్ని అందజేశారు.

**కృష్ణాలో :**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ సూచన మేరకు, కృష్ణా జిల్లాలో నియోజకవర్గ ఇంచార్జ్ లు కలెక్టర్ కార్యాలయంలో పెంచిన విద్యుత్ ధరలు వెంటనే తగ్గించాలని నిరసన నిర్వహించారు. అలాగే కలెక్టర్ కి వినతిపత్రం కృష్ణాజిల్లా జనసేన నాయకులతో కలిసి అందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ గతంలో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అని చెప్పి ఇప్పుడు ఇలా అర్థాంతరంగా చార్జీలు పెంచడం ప్రజల్ని మరో మారు మోసం చేయడమే అవుతుందని ప్రభుత్వంపై దుయ్యబట్టారు.

**అనంతపురంలో :**

విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించడానికి వస్తుంటే కార్యాలయం లోపలికి వెళ్లనివ్వకుండా బయటే పోలీసుల తోపులాటలో దెబ్బలు తగిలి హాస్పిటల్ పాలైన జనసేన పార్టీ కార్యకర్త రామకృష్ణను పరామర్శించారు. రామకృష్ణకు ధైర్యం చెప్పి మేమందరం ఉన్నామని జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేసారు.

**పశ్చిమగోదావరి జిల్లాలో :**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి భారీ ఎత్తున కరెంట్ చార్జీలు పెంచడాన్ని జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఫ్యాన్ గుర్తు చూసి ఓటు వేసిన రాష్ట్ర ప్రజల ఇళ్ళల్లో ఫ్యాన్లు వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని జనసేన నాయకులు అన్నారు. సామాన్యుడి దగ్గర నుండి మధ్య తరగతి ప్రజల వరకు ఈ పెరిగిన కరెంట్ చార్జీల భారం అధికంగా ఏర్పడిందని జనసేన పార్టీ జిల్లా నాయకులు అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఒకవైపు ఈ ప్రభుత్వం చెత్తకు, నీటికి, ఇంటికి పన్నులు పెంచింది. మరోవైపు నిత్యావసర వస్తువులకు ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్య ప్రజలు కొనలేని తినలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మూలిగే నక్క మీద తాటిపండు పడిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచింది. ఇలా పన్నుల రూపంలో వసూలు చేస్తూ ప్రజలకు తగిన వసతులు కల్పిస్తున్నారా అంటే అదీ లేదు. జిల్లాలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.. అందుకని ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

**తూర్పుగోదావరి జిల్లాలో :**

జగన్ రెడ్డి ప్రభుత్వం ఏ క్షణాన ఏ పన్ను వేస్తుందో.. ఏ ఛార్జీలు పెంచుతుందో తెలియక పేద, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్న పరిస్థితులు రాష్ట్రంలో తలెత్తాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. జగన్ రెడ్డి ఫ్యాను గుర్తు చూసి ఓటేసిన వారూ ఈ రోజు ఇంట్లో ఫ్యాను వేయాలంటే భయపడే పరిస్థితి తీసుకువచ్చారన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు విషయంలో వెనక్కి తగ్గే వరకు జనసేన పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. శుక్రవారం ఉదయం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, నియోజకవర్గాల ఇంఛార్జులతో కలిసి పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. అనంతరం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం డీఈవో సీహెచ్ సత్తిబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "యువకుడయిన జగన్ రెడ్డి చక్కటి పరిపాలన అందిస్తారని రాష్ట్ర ప్రజలు భావించారు. గతంలో మీరు బాదుడే బాదుడు అంటూ పాదయాత్రలో ముద్దులు పెట్టుకుంటూ తిరిగారు. ఈ రోజు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసిన ప్రజల ఇళ్లలో ఫ్యాన్లు తిరగకుండా చేశారు. ఫ్యాన్ ఆన్ చేయాలంటేనే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భయం వేస్తోంది. ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రానికి మంచి రోజులు రావాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల దగ్గర నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు అందరూ కలిసి కలెక్టర్‌కి వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి. లేదంటే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తాం. ఇలాంటి విచిత్రమైన పరిపాలన, ప్రజల్ని ఇబ్బంది పెట్టే పరిపాలన, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే ఈ ముఖ్యమంత్రి ఏ మాత్రం పాలన దక్షత లేని వ్యక్తి అని అర్ధం అవుతోంది. గత రెండేళ్ల కాలంలో కరోనా కారణంగా పేద ప్రజలు ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇంటికి సగటున విద్యుత్ ఛార్జీ రూ.500 పెంచేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నాం. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సమస్యల మీద గళం విప్పి ప్రభుత్వం వెనక్కి తగ్గే వరకు పోరాటం చేస్తామన్నారు.

**- భారీ నిరసన ప్రదర్శన.. రోడ్డుపై బైఠాయింపు**

అంతకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కాకినాడలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఉదయం గంట 10. 30 నిమిషాల సమయంలో మనోహర్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు, నియోజకవర్గాల ఇంఛార్జులతో కలసి స్థానిక జెడ్పీ సెంటర్‌కు చేరుకున్నారు. అప్పటికే అక్కడ భారీ సంఖ్యలో చేసుకున్న జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలతో కలసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని నినదిస్తూ జెడ్పీ సెంటర్ నుంచి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, బాబు జగ్జీవన్ రామ్ బొమ్మ మీదుగా ధర్నా చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించారు. కలెక్టరు కార్యాలయం వైపు వెళ్తుంటే పోలీసులు ఆంక్షలు తెలిపారు. ధర్నా చౌక్ వద్ద రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా కలెక్టర్ గారి కార్యాలయానికి చేరుకున్నారు. ధర్నా సందర్భంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాలన్నీ జనసేన శ్రేణులు ఇచ్చిన నినాదాలతో మారుమోగాయి. ఆ ప్రాంతం జనసేన జెండాలతో నిండిపోయింది. బాదుడే.. బాదుడు.. మూడేళ్ల పాలనలో ఏడు సార్లు పెంచిన ఛార్జీలు వెంటనే తగ్గించాలి.. కరెంటు కోత ఛార్జీల మోత.. పేద మధ్యతరగతి ఆర్తనాదాలు – అంధకారంలో రాష్ట్రం.. అంటూ పెద్ద ఎత్తున ప్లకార్డులు ప్రదర్శించారు. కలెక్టరేట్ పరిసరాలన్నీ జనసేన శ్రేణుల నినాదాలతో మారుమ్రోగాయి.

**విశాఖపట్నంలో :**

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. శివ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యుత్ చార్జీల పెంపు నిరసనగా జనసేన పార్టీ నేతృత్వంలో జిల్లా పరిషత్తు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా జనసైనికులు ర్యాలీ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ, ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి వారంతా నినాదాలు చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళనకారులను అడ్డుకున్నారు. వినతిపత్రం అందజేయడానికి పోలీసులు జనసేన నాయకులను, కార్పొరేటర్ లను మాత్రమే కలెక్టర్ కార్యాలయం లోపలికి అనుమతించారు. జిల్లాకలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డి ఆర్ ఓ మూర్తికి వారు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే కోవిడ్ వలన పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, ఈ తరుణంలో విద్యుత్ చార్జీలు పెంచడం సరికాదని జనసేన ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య చెప్పారు. కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఆరు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే భారీ ఉద్యమం చేపడతామని తెలిపారు.

# బాలికలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టాలి

## రామచంద్రపురం జనసేనపార్టీ ఇంఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్




రామచంద్రపురం, (జనస్వరం) : తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం రూరల్ కాపవరం గ్రామంలో ఆరు సంవత్సరాల చిన్నారి బాలికపై జరిగిన హత్యాచారం ఘటనపై రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ద్రాక్షారామ బోస్ బొమ్మ సెంటర్‌లో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తదనంతరం రామచంద్రపురం పట్టణంలో ఆర్‌డీఓకి వినతి పత్రం అందజేస్తూ చిన్నారి బాలికపై జరిగిన అత్యాచార ఘటనకు చింతిస్తూ జనసేన పార్టీ తరపున పాప భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్‌డీఓకి అభ్యర్థన సమర్పించారు. ఈ ఘటనకు సంబంధించి ఆ కుటుంబానికి ఒక భరోసా కల్పించే కార్యక్రమంలో ప్రభుత్వం తరపు నుండి ఆర్థిక సహాయం 25 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా అందించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం యంత్రాంగం దృష్టి సాధించాలని పోలిశెట్టి చంద్రశేఖర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లా వీర మహిళా విభాగం కోఆర్డినేటర్లు చల్లా లక్ష్మి, కదలి ఈశ్వరి, ముత్యాల జయలక్ష్మి, తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శులు బుంగా రాజు, సంపత్, దేగల సతీష్, కాజులూరు మండల అధ్యక్షులు బోండా వెంకన్న, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు పోతా బత్తుల విజయ్ కుమార్, గంగవరం మండలం అధ్యక్షులు చిర్రా రాజ్ కుమార్, పట్టణ 3వ వార్డు కౌన్సిలర్ అంకం శ్రీనివాస రావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వీర మహిళలు దారపు శిరీష, పితాని కరుణ, రమణ కుమారి, సుబ్బలక్ష్మి, కనక రత్నం, వీర వేణి, జనసేన నాయకులు, నియోజక వర్గం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో పార్టీలోకి భారీగా చేరికలు



శింగనమల, (జనస్వరం) : జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ అధికారమే లక్ష్యంగా రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, జనసేన పార్టీ అనంతపురం జిల్లా నాయకులు పెండ్యాల హరి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండలం గంగనపల్లి పంచాయతీ తుంపెర గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి 120మంది పెద్దలు, యువకులు జనసేన పార్టీలోకి చేరారు. వీరికి జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గుండా మురళి, ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని రాష్ట్రఅభివృద్ధి శూన్యంగా ఉందని రాబోయే కాలంలో జనసేన పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని 2024లో జనసేన ప్రభుత్వాన్ని స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పన చేపట్టి నిరుద్యోగాన్ని తగ్గిస్తామని అనంతపురం జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు వలసలను తగ్గిస్తామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చొప్పా చంద్ర, అవుకు విజయ్, మండల అధ్యక్షులు, జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

## 'ఇంటింటికి – జనసేన సిద్ధాంతాలు'

మార్కాపురం, (జనస్వరం) : ప్రకాశం జిల్లా జనసేనపార్టీ మార్కాపురం కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జనసేనపార్టీ రాష్ట్ర ఐటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి మద్దెల సాయి మేఘన మాట్లాడుతూ జనసేనపార్టీ చేసిన కార్యక్రమాలను ప్రచురించి ఇంటింటికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, పూజ లక్ష్మి, గుండెబోమ్మ శ్రీను, ప్రకాశం జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ వీరిశెట్టి శ్రీనివాసులు, బీసా హరీష్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాకరాపేట ఘాట్ రోడ్డు ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం

## చంద్రగిరి జనసేన నాయకులు దేవర మనోహర



భాకరాపేట, (జనస్వరం) : చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం భాకరాపేట ఘాట్లో అనంతపురం జిల్లా ధర్మవరం పెళ్లి బృందం బస్సు ప్రమాద ఘటనలో ఎనిమిది మంది మృతికి మరియు 44 మంది క్షతగాత్రులకు ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని జనసేన నాయకులు మీడియా ముఖంగా ఆరోపించారు. తరచూ భాకరాపేట ఘాట్ లో ప్రమాదాలు జరుగుతున్నా సరే ఎటువంటి రోడ్డు రోలింగ్ లేకపోవడం, ప్రమాదకరంగా ఉన్నటువంటి మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఉందని గుర్తించే విధంగా ఎటువంటి సూచనలు చేసే గుర్తులు లేకపోవడం టర్నింగ్ లో ఎటువంటి స్పీడ్ లిమిట్ సూచనలు ఉన్న బోర్డు గాని లేకపోవడం, రోడ్డు వెడల్పు చేయకుండా రోడ్డు పక్కన ఉన్నటువంటి ముళ్ళ కంపలను, భారీ గేట్స్ తీసివేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు. సరాసరి రోజుకు 2 ప్రమాదాలు జరుగుతున్నా సరే ప్రభుత్వం పెడచెవిన పెట్టడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ప్రమాద బాధితులకి తక్షణమే ప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొకరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని అలాగే క్షతగాత్రులకు లక్ష రూపాయలు సహాయంగా అందించాలని అలాగే వారి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వం భరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక మునుపు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తక్షణమే భాకరాపేట ఘాట్ లో ఉన్నటువంటి మూడు ఘాట్ రోడ్డు ప్రమాదకర మలుపు దగ్గర రోడ్ రోలింగ్ వేయాలని మరియు ప్రమాద సంకేతాలు తెలియజేసే విధంగా రేడియం స్టిక్కర్స్ నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు అయినా ఎస్పి వెంగళప్ప నాయుడుకి, డీఎస్పీ నర్సప్పకి, అలాగే చంద్రగిరి సీఐ శ్రీనివాసులుకి, మిగిలిన ప్రభుత్వ అధికారులకు, మరియు స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించిన ప్రజలకి జనసేనపార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

**జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి ముకరం చాంద్**

**సిద్దవటం, (జనస్వరం) :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం నందు ముకరం చాంద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పక్ష నేతగా ఉన్నప్పుడు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలను అడిగారని ఒక్కసారి మాత్రమే అవకాశం ఇచ్చారని ఇదే లాస్ట్ అని పార్టీకి గడ్డుకాలం తప్పదని ఆయన అన్నారు. విపరీతంగా భూకబ్జాలు దౌర్జన్యాలు ఎక్కువైపోయాయి. ప్రజలందరూ గమనిస్తున్నారని, ఈ సారి వైసీపీ అధికారం వస్తే ప్రజల ఇల్లు కూడా లాక్కొని ఇది మా ఇల్లు అంటారని దౌర్జన్యాలు ఎక్కువవుతాయన్నారు. సిద్ధవటం ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని రోడ్డు విస్తరణ పేరుతో ఉన్న ఇల్లు కూల్చేసి పేద ప్రజలకు ఇంట్లో నిలువ లేకుండా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విస్తరణ పనులు కానప్పుడు ఎందుకు రోడ్డు పక్కన ఇల్లు పగలగొట్టాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 సంవత్సరంలో జనసేన పార్టీ విజయం సాధించి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఇప్పటికే సర్వేలు చెబుతున్నాయన్నారు. అలాగే సామాన్య ప్రజలు ఇసుక కొన్ని స్థితిలో లేరన్నారు. మా ప్రభుత్వం రాగానే ఒక ప్పుడు జిల్లా కేంద్రంగా ఉన్న సిద్ధవటాన్ని రూపు రేఖలు మారుస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో రెండో స్థానంలో ఉన్న మైనారిటీ నేతలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఒక్కసారి ముఖ్య మంత్రిగా చేయండి అన్నాడు, ప్రజలకు త్రీడీ సిని మా చూపుతున్నాడని ప్రజలందరూ గమనిస్తున్నా రని ఎక్కడ చూసినా భూకబ్జాలు దౌర్జన్యాలు ఎక్కు వై, వైయస్సార్ పార్టీ పైన ప్రజల విశ్వసనీయత కోల్పోయారని చీప్ లిక్కర్ గురించి రాష్ట్ర ముఖ్య మంత్రి అసెంబ్లీలో మాట్లాడటం దయ్యాలు వేదాలు చెప్పినట్లు ఉందని, రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల నాయకులు కే. రాజేష్ జనసై నికులు ఆవుల రాజా, ఆవుల విశ్వ, సొహైల్, మొం డెం రాజా, సుబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి అయ్యవారు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్యలపై అధికారులకు వినతిపత్రం



**విశాఖపట్నం, (జనస్వరం) :** హెచ్‌పీసీఎల్ ఎక్స్టెన్షన్ లో భాగంగా పెద్ద పెద్ద పరికరాలు కంపెనీలోకి రావాల్సి ఉందని దాని వలన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ నుంచి మల్కాపురం మెయిన్ రోడ్ మీద ఉన్న డివైడర్ నీ తొలగిస్తున్నారు. డివైడర్ తొలగించిన తరువాత ప్రమాదాలు జరిగే ఆస్కారం అధికంగా ఉంది. కాబట్టి డివైడర్‌ను తొలగించుటకు మేము ప్రజల ప్రాణాల దృష్ట్యా వ్యతిరేకిస్తున్నాము. కానీ డివైడర్ తొలగించే పరిస్థితి తప్పనిసరి కాబట్టి పారిశ్రామిక ప్రజలకు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని జనసేన పార్టీ తరపున బలంగా డిమాండ్ చేస్తున్నాము. అవి ఏమనగా

1. డివైడర్ ను తొలగించిన వెంటనే తాత్కాలిక డివైడర్ ను ఏర్పాటు చెయ్యాలి. అదే విధంగా రేడియం స్టికర్స్ అమర్చి రాత్రి పూట ప్రమాదాలు జరగకుండా కాపాడాలి. ఈ ప్రాంతంలో ప్రయాణించు వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరిగిన దానికి పూర్తి బాధ్యత %నూజా% కంపెనీ వహించాలి అని జనసేన పార్టీ తరపున బలంగా డిమాండ్ చేస్తున్నాము.
2. డివైడర్ తొలగించిన తరువాత దుమ్ము ధూళి విపరీతంగా పెరుగుతుంది. కావున జీవీఎంసీ నుంచి అధికంగా మాన్ పవర్ ను పెట్టి ఎప్పటికప్పుడు శుభ్రం చెయ్యాలి. లేని పరిస్థితిలో రోడ్ వారు షాపులు, ఇళ్ళు దారుణంగా తయారవుతాయి. రెండు డిమాండ్ లను లిఖితపూర్వకంగా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయునచో మేము స్వాగతిస్తాము లేని పక్షంలో మేము నిలువరిస్తామని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**అనపర్తి, (జనస్వరం) :** రామవరం గ్రామంలో దళిత వాడలో ఇటీవల అకాలం గా వీచిన భారీ గాలి వల్ల ఇంటి పైకప్పు ఎగిరి పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, జనసైని కులు ఆ నిరుపేద కుటుంబమైనా చింతపల్లి అప్పారావుకి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమం లో అనపర్తి మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామారావు, అనపర్తి నియోజకవర్గ జనసైనికులు శ్రీనివాస రెడ్డి, దుర్గారెడ్డి శివ, సోమశేఖర్, నాగిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, అమీర్, చంటి, రాజేష్, అప్పారావు పాల్గొన్నారు.

## వీరఘట్టం మండలంలో పర్యటన




**వీరఘట్టం, (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు వీరఘట్టం మండలం కంబర వలస, బొడ్లపాడు ఎంపీటీసీ పరిధిలో ఉన్న రేగులపాడు, తూడి గ్రామాల్లో పర్యటించారు. గుడివాడ గ్రామంలో జనసైనికులకు, ప్రజలకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికులు యొక్క సంక్షేమం కోసమే పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అలాగే గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని క్రియాశీలక సభ్యులకు సూచించారు. జనసేన వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని వాళ్ళకి క్రియాశీలక సభ్యులు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధంగా బలమైన మార్పుకు శ్రీకారం చుట్టవలసిన అవసరం ఉందని జనసైనికులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డొంక శివప్రసాద్, వజ్రగడ రవికుమార్ (ఎంపీటీసీ అభ్యర్థి) జనసైనికులు పాల్గొన్నారు.

## సుండుపల్లి మండలంలో పర్యటన



**సుండుపల్లి, (జనస్వరం) :** జనసేన నాయకులు ఎం వెంకటేశ్వరరావు పార్టీలో చేరిన తరువాత మొదటి సారి సుండుపల్లి మండలానికి రావడంతో ఆయనకు మండల జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు శాలువతో సత్కరించి పూల మాలలతో ఘనస్వాగతం పలికారు. జనసేనపార్టీ నాయకులు రామశ్రీనివాసులు ఆధ్వర్యంలో సుండుపల్లి మండల ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన నేత ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వివిధ సామాజిక వర్గాల నేతల వారిని కలవడంతో పాటుగా భావితరాల భవిష్యత్తు కోసం జనసేనపార్టీ అహర్నిశలు భాధ్యతగా ముందుకు వెళ్తుంది. రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మనుగడ మార్పు కోసం ఒక అవకాశం జనసేనపార్టీకి ఇవ్వండి అని పిలుపునిచ్చారు. అలానే నిరంతరం రద్దీగా ఉండే రాయచోటి, సుండుపల్లి మధ్య రహదారి హెచ్చు తగ్గులు గుంతల మాయమై కొత్తగా ఏర్పాటు చేస్తున్న కల్వర్టులు వద్ద హెచ్చరిక బోర్డు లేక అభద్రతా భావంతో చాలా రకాల సమస్యలు పడుతూ ఆ రహదారిపై రాకపోకలకు వాహనాదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున సంబంధిత ప్రభుత్వ అధికార యంత్రాంగం వారు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల జనసేనపార్టీ నాయకులు, ఓబులేసు, రాజగోపాల్, వీరమహిళ రెడ్డిరాణి, మున్నా జనసైనికులు, సుండుపల్లి మండల చిరంజీవి యువత అధ్యక్షుడు రవీంద్ర, మెగా డిజిటల్ అధ్యక్షుడు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తామరఖండి గ్రామంలో పర్యటన



**తామరఖండి, (జనస్వరం) :** సీతానగరం, తామరఖండి గ్రామంలో జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు పర్యటించడం జరిగి ంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామం నుంచి ఇసుక అక్రమ రవాణాకు కొంతమంది అధికార పార్టీ శ్రేణులు అక్రమాలకు పాల్పడుతున్న సమయంలో ఆందోళన చెందుతున్న గ్రామస్తులకు మేమున్నామని ధైర్యం చెప్పడం జరిగింది. వైసిపి దాష్టీకమైన విధానాలను అడ్డుకోవడానికి జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ కార్యాలయం ఏర్పాటు



**విజయనగరం, (జనస్వరం) :** స్థానిక 44వ డివిజన్ అయ్యన్నపేటలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు లాలి శెట్టి రవితేజ, ఎర్నాకుల చక్రవర్తి, జిల్లా యువ జన విభాగం నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్, కార్యకర్తలు, వీర మహిళలు, మెగా అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## యస్. కోటలో పార్టీలోకి చేరికలు

**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ నియోజకవర్గ నేత వబ్బిన సత్తిబాబు ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు, కళ్లేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోకాడ సన్యాసయ్య, కొత్తవలసకు చెందిన రామదాసు కాశీ జనసేన పార్టీలో చేరారు. జనసేనపార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరినట్టు వారు తెలిపారు. సన్యాసయ్య గారి చేరికకు కృషి చేసిన వీర మహిళ వెంకట లక్ష్మిని పార్టీ నాయకులు అభినందించారు. ఐకమత్యంతో పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వేపాడ, ఎల్.కోట, ఎస్.కోట, కొత్తవలసకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం నారాయణ స్వామి నోటికి తాళం, చేతికి కమండలం తప్పదు !

**జనసేన నాయకులు పొన్నా యుగంధర్**

గంగాధర నెల్లూరు, (జనస్వరం) : అవినీతి పరుడైన ఉప ముఖ్యమంత్రి కె నారాయణ స్వామిని వచ్చే ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెపుతానని జనసేన జి డి నెల్లూరు నియోజక వర్గం ఇంఛార్జి పొన్నా యుగంధర్ సవాలు విసిరారు. అధికార బలంతో విర్రవీగుతున్న ఆయనకు తగిన శాస్తి చేయడానికి ప్రజలు సిద్దంగా వున్నారని చెప్పారు. నోటిని అదుపులో పెట్టుకోకుండా మాట్లాడుతున్న ఆయన నోటికి తాళం వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో అయన అనుచరులు అడ్డూ అదుపూ లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాధ్యత కలిగిన పదవిలో వున్న ఆయన అవినీతిపై వార్తలు రాస్తే కేసులు పెడతానని బెదిరరించడం సిగ్గు చేటన్నారు. అవినీతి, అక్రమాలు వెలుగులోకి తెచ్చిన వారిని ప్రశంసించి విచారణకు ఆదేశించడం పోయి బెదిరించడం చూస్తే అతనికి అందులో భాగం ఉందని భావించవలసి వస్తున్నదని చెప్పారు. పత్రిక విలేకరులకు జనసేన అండగా ఉంటుంది. వారిపై కేసులు బనాయిస్తే సొంత ఖర్చులతో కోర్టులో వాదిస్తానని హెచ్చరించారు. 2019 వ సంవత్సరంలో ఇచ్చిన మాటకు కట్టుబడి స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా ముగించడానికి గల కారణాలు ఏమిటి? రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తానని ప్రగల్భాలు ఉత్తుత్తి వాగ్దానాలు పలికిన మీరు దాన్ని తుంగలో తొక్కి అవినీతికి ఆజ్యం పోశారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో జగన్ మాటలకు మోసపోయిన ప్రజలు నారాయణ స్వామీ లాంటి వారిని కూడా గెలిపించారని వ్యాఖ్యానించారు. అయితే నిజం గ్రహించిన ఓటర్లు ఈ సారి ఓడించి కమండలం చేతికి ఇస్తారని జోస్యం చెప్పారు. ప్రజల కోసం, ప్రజా క్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనను ఓడించి చరిత్ర సృష్టించడానికి తాను సిద్ధంగా ఉన్నానని యుగంధర్ చెప్పారు.



# ఫ్యాను గుర్తుకు ఓటేసినందుకు ఫ్యాన్లు తిరగని పరిస్థితి

- వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి ప్రజల్ని మోసం చేసింది
- కరెంటు ఛార్జీల పెంపును జనసేన పార్టీ ఖండిస్తోంది
- ప్రజల మీద భారం మోపాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- బాధ్యతగల ప్రతిపక్షంగా జనసేన పార్టీ సామాన్యుడి పక్షాన రోడ్డెక్కుతుంది
- రాజమండ్రిలో మీడియాతో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**తూర్పుగోదావరి, (జనస్వరం) :** ఫ్యాను గుర్తు చూసి ఓటేసిన ప్రజల ఇళ్లలో ఫ్యాన్లు తిరగని పరిస్థితి వచ్చిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసి భారీ ఎత్తున కరెంటు ఛార్జీలు పెంచడాన్ని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు. సంక్షేమమనే గోబెల్ ప్రచారంతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని చెప్పారు. బుధవారం సాయంత్రం తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన మనోహర్‌కి రాజమండ్రి విమానాశ్రయంలో జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "మూడేళ్ల వైసీపీ పరిపాలనలో రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయింది. నిజాయితీతో కూడిన పరిపాలన అందించలేని పరిస్థితి. ఇప్పుడు వివిధ కేటగిరీలుగా ఉన్న విద్యుత్ కనెక్షన్ల ద్వారా గృహ అవసరాలకు ఉపయోగడే విధంగా, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న సామాన్యుడిని ఇబ్బంది పెట్టే విధంగా ప్రభుత్వ నిర్ణయం ఉంది. ఈ ప్రభుత్వ పాలన సామాన్యుడిని ఇబ్బంది పెట్టే విధంగా ఉంది. ప్రజల గురించి ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఏ మాత్రం బాధగాని, ఆలోచనగాని లేదు. అంధకారంలో ఉన్న రాష్ట్ర ప్రజల్ని కాపాడాలనే బాధ్యత లేక పోవడం విచారకరం. పాదయాత్రలో నవరత్నాల పేరిట చేసిన ప్రచారంతో రాష్ట్రానికి నూటికి నూరు పాళ్లు నష్టం జరుగుతోంది. విద్యుత్ ఛార్జీల పేరిట ఫార్మల్ గా నోటిఫికేషన్ ఇచ్చి ప్రజల మీద భారం మోపాలని చూస్తే సామాన్యుడితో పాటు జనసేన పార్టీ రోడ్డు మీదకు వచ్చి ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వం దిగి వచ్చేలా పోరాటం చేస్తుంది. కొంత మందికే ఉపయోగపడేలా, సామాన్యుడిని ఇబ్బంది పెట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. ఈ అంశం మీద బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా జనసేన పార్టీ ముందుకు వచ్చి ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది. ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లు ప్రజలకు అర్ధం అయ్యేలా చేస్తాం. పెంచిన విద్యుత్ ఛార్జీలు ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తీసుకునే విధంగా ప్రజలతో కలసి ఆందోళనలు చేపడతాం. ఇప్పటికే ఆరు నెలల నుంచి రోజుకు ఆరు గంటల చొప్పున అనధికారిక కోతలు విధిస్తున్నారు. ఇప్పుడు అది కాస్త 8 గంటలకు చేరిందన్నారు. అంతకు ముందు రాజమండ్రి విమానాశ్రయంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన నాదెండ్ల మనోహర్‌కి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, రాజమండ్రి నగర అధ్యక్షులు వై.శ్రీను, పార్టీ నాయకులు మేడా గురుదత్ ప్రసాద్, అత్తి సత్యనారాయణ, బండారు శ్రీనివాస్, వేగుళ్ళ లీలాకృష్ణ, శెట్టిబత్తుల రాజబాబు, శ్రీమతి మాకినీడి శేషు కుమారి, పాటంశెట్టి సూర్యచంద్ర, తుమ్మల బాబు, వరుపుల తమ్మయ్య బాబు, మరెడ్డి శ్రీనివాస్, పోలిశెట్టి చంద్రశేఖర్, డి.ఎమ్.ఆర్. శేఖర్, విడివాడ రామచంద్రరావు, రెడ్డి అప్పలనాయుడు, మేకా ఈశ్వరయ్య, చిర్రి బాలరాజు, గంటా స్వరూప, ప్రియా సౌజన్య, ఘంటసాల వెంకట లక్ష్మి, పొలాసపల్లి సరోజ, వాసిరెడ్డి శివప్రసాద్, చిక్కాల బాబులు, చల్లా లక్ష్మి, విశాలి, కదలి ఈశ్వరి, ముత్యాల జయలక్ష్మి, అమరాది వల్లి రామకృష్ణ, పుణ్య మంతుల బాబురావు మూర్తి, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి నగర కమిటీల సభ్యులు, జనసైనికులు నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా సాధనకు రిలే నిరాహారదీక్షలు




**మార్కాపురం, (జనస్వరం) :** మార్కాపురమును ప్రత్యేక జిల్లా చేయాలనీ కోరు తూ మార్కాపురం జిల్లా సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో ఒంగోలులోని కలె క్టర్ కార్యాలయం ఎదుట జేఏసీ వైస్ చైర్మన్, జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాధ్, జిల్లా సాధన సమితి ఛైర్మన్ కందుల నారాయణరెడ్డి, జిల్లా సాధన సమితి ట్రెజరర్ వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా సాధన సమితి కన్వీనర్ సైదా, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సుదర్శన్, సీపీఐ పార్టీ నాయకులు నాసరయ్య, సీపీఎం పార్టీ నాయకులు రూబెన్, బాల నాగయ్య రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాధ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతం పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం అని, మార్కాపురం జిల్లా కేంద్రంగా అవ్వటానికి అన్ని విధాలుగా సరైన ప్రాంతమని, జిల్లాగా ఏర్పడకపోతే ఈ పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి మరింత దూరం అవుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల అభిష్టాన్ని పరిగణలోకి తీసుకొని జిల్లాగా ప్రకటిస్తే, ఈ ప్రాంతవాసులకు మరింత మేలు చేసిన వారవుతారని తెలియజేశారు. అలాగే జనసేనపార్టీ ప్రకాశం జిల్లా నాయకులు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి అరుణ రాయపాటి, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు రాంబాబు చనపతి, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు కందుకూరి వాసు, పల్ల ప్రమీల, బొందిలి శ్రీదేవి, ఒంగోలు నగర జనసేనపార్టీ కార్యదర్శులు శివ, నారాయణ, నరేంద్ర వేంప, గోవింద్ కోమలి, ఇర్ఫాన్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శు లు ఆకుపాటి ఉష, 25వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పోకల నరేంద్ర, 28వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు కోట సుధీర్ రిలే నిరాహారదీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుమల శెట్టి వీరయ్య, శిరిగిరి శ్రీనివాసులు, పొదిలి మండల అధ్యక్షులు పెరుసోముల శ్రీనివాసులు, రత్న కుమార్, జిల్లా లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి శైలజ, పిన్నెబోయిన శ్రీను, రామిరెడ్డి, పోటు వెంకటేశ్వర్లు, వీరిశెట్టి శ్రీను, వెంకట్, జనసేన కార్యకర్తలు, జిల్లా సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం

**ధర్మవరం, (జనస్వరం) :** భాకరాపేట ఘాట్ లో యాక్సిడెంట్ కు గురై మృతి చెందిన ఎం.వెంగప్ప, ఎం. కాంతమ్మ, లక్ష్మీకాంతమ్మ వారి కుటుంబానికి 60 వేల రూపాయలు అలాగే 41 మంది క్షతగాత్రులలో ఇద్దరైన గోపి చరణ్ కు, మహేంద్రలకు వారి కుటుంబాన్ని పరామర్శించి ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబానికి మొత్తం ఒక్కొక్కరికి 10 వేలు రూపాయలు జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి అందజేయడం జరిగింది. అలాగే జనసేన పార్టీ వారికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్లూరు దాసరి రామాంజనేయులు, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, మండల కన్వీనర్స్ నాగ సుధాకర్ రెడ్డి, పుర్రం శెట్టి రవి, జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయ రామాంజనేయులు, నాయుడు నాయక్, కోటికి రామంజి, పేరూరు శ్రీనివాసులు, మోహన్, గొట్లురు చంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య, రాజ్ ప్రకాష్, ఇండ్ల రామాంజనేయులు, శివ శంకర్, నీలురి లక్ష్మి నారాయణ, నీలురి నాగార్జున, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఉరవకొండ (జనస్వరం) :** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నెరిమెట్ల గ్రామానికి చెందిన పర్వతయ్య అనే వ్యక్తి కుటుంబానికి ఉరవకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బోయ చంద్రశేఖర్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. కరోనా కాలంలో జనసేనపార్టీ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నెరిమెట్ల గ్రామ యువత పాల్గొన్నారు.

## పార్టీలోకి చేరికలు



**కడప (జనస్వరం) :** రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టి. సుండుపల్లి మండలం, భాగంపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాము నాయక్ అలాగే ఆయన వర్గంతో పాటుగా పలువురు కృష్ణా నాయక్, మున్నా నాయక్, శ్రీనివాస్ నాయక్, రాజు నాయక్ తదితరులు జనసేనపార్టీలోకి చేరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన నాయకులు రామశ్రీనివాసులు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. రామశ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేనపార్టీ పుంజుకుంటోందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసే అరాచక పాలనకు ప్రజలు విసుగు చెందుతున్నారన్నారు. కొత్తగా పార్టీలోకి చేరిన వారిని జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటంను కడప జిల్లాలో కలిపిన ప్రభుత్వానికి జనసేన నాయకుల కృతజ్ఞతలు



**రాజంపేట, (జనస్వరం) :** జిల్లాల విభజన వల్ల రాజంపేటను కాకుండా రాయచోటిని జిల్లా చేయడం వల్ల సిద్ధవటం ప్రజలు చాలా నష్టపోతారని, కడపకు 20 కిలోమీటర్లు దూరమని, రాయచోటి 70 కిలోమీటర్లు అని సిద్ధవటంను కడపలోనే కలపాలని సిద్ధవటం మండలంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు ధర్నాలు, ర్యాలీలు, సంతకాల సేకరణ, కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం జనసేన నాయకులు, కార్యకర్తలు పోరాటాల ఫలితంగా సిద్ధవటంను కడపజిల్లాలో కలుపుతూ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వంకు ప్రత్యేక కృతజ్ఞతలు తేలియజేస్తు ఈ విజయం జనసేన పార్టీ విజయమని సిద్ధవటం మండల నాయకులు కొట్టే.వెంకట రాజేష్ మీడియాతో మాట్లాడుతూ సిద్ధవటం మండల ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ జనసేన పోరాటాలను అభినందించారు.

## అల్లూరు వైద్యసిబ్బంది నియామకంలో ప్రభుత్వ జాప్యాన్ని ఖండిస్తూ జనసేన నాయకుల నిరసన

**నెల్లూరు ( జనస్వరం ) :** అల్లూరు ప్రభుత్వ ప్రజావైద్యశాలలో వైద్యసిబ్బంది నియామకంలో ప్రభుత్వ జాప్యాన్ని ఖండిస్తూ అల్లూరు ప్రభుత్వ ప్రజావైద్యశాల వద్ద భారతీయ జనతాపార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మద్దతు తెలిపింది. జనసేన నాయకులు మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాల మీద దృష్టి సారించి ప్రజలకి మెరుగైన వైద్య అందించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. అల్లూరు ప్రభుత్వ ప్రజావైద్యశాలలో తక్షణమే వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. లేని పక్షంలో జనసేనపార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో సామాన్య ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు కలిగించకుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అలాగే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బాదుడికి నిజమైన నిర్వచనం జగన్ ప్రభుత్వం

- పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి
- సామాన్య ప్రజలకు జగన్ అన్న కరెంటు షాకు పథకం
- జగన్ పాలనలో ప్రజలపై రూ.40 వేల కోట్ల భారం
- విసనకర్రలు విసురుకుంటూ వినూత్న నిరసన
- పేద సామాన్య వర్గాలు రోజుకు ఒక యూనిట్ వాడాలా? సీఎం జగన్
- నవరత్నాలు కాదు నవ పన్నుల బాదుడు పథకాలు అని పేరు పెట్టండి
- సీఎం జగన్ అక్కడ బటన్ నొక్కితే ఇక్కడ బాదుడు మొదలైంది అని అర్థం
- జనసేన అధినేతపవన్ కళ్యాణ్‌తోనే ప్రజా సమస్యలకు పరిష్కారం
- విద్యుత్ ఛార్జీల పెంపు రొటీన్ అయింది
- పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు పేద సామాన్య వర్గాలకు భారమైన విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ లెనిన్ సెంటర్ వద్ద జనసేన పార్టీ విజయవాడ ఆధ్వర్యంలో విసనకర్రలు విసురుకుంటూ వినూత్న నిరసన కార్యక్రమం నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు రాష్ట్రంలో రొటీన్ అయిపోయిందని, 3 సంవత్సరాల్లో 40 వేల కోట్ల రూపాయల విద్యుత్ బిల్లుల భారాన్ని ప్రజలపై మోపరని, అందుకే జగన్ అన్న కరెంటు షాక్ పథకం అని ప్రజలు ఈ భారం మోయలేక వాపోతున్నారన్నారు. పేద సామాన్య ప్రజలకు ప్రతి యూనిట్‌కు రూ.45 పైసల నుంచి రూ.1.57 పైసల భారం పడిందని దీనికి అదనంగా సర్దుబాటు చార్జీలు వేశారని ప్రజలు మోయలేని భారం వేసిన ఈ ప్రభుత్వానికి సాగనంపడం మాత్రమే ఇక మిగిలిందని, ఎండాకాలంలో విద్యుత్ వినియోగం అధికంగా ఉన్న సమయంలో కావాలనే చార్జీలను, స్లాబులను మారుస్తున్నారన్నారు. తద్వారా పేద సామాన్య వర్గాల జేబులు కొల్లగొడుతున్నారని, ఫ్యానుకు ఓటు వేసిన పాపానికి నేడు రాష్ట్ర ప్రజలు ఫ్యాన్ వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని, ఇక రాబోయే రోజుల్లో ప్రజలు విసినకర్ర విసురుక్కునే దుర్భర పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడ్డాయని, ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును రద్దు చేయకపోతే ప్రజలు ఈ ప్రభుత్వాన్నీ కృష్ణానదిలో కలిపి వేయడం ఖాయమని, రాష్ట్రంలో నవరత్నాల పథకాలు అమలు లేదని నవ పన్నుల బాదుడు పథకాలు మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. బాదుడే బాదుడుకు అసలైన నిర్వచనం జగన్ ప్రభుత్వమని, శుక్రవారం జగన్ ప్రవేశపెట్టిన తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం ఉపేంద్ర కూడా జగన్‌కి అర్హత లేదని సొంత తల్లి విజయమ్మకు, సోదరి షర్మిలకు అన్యాయం చేసినటువంటి వ్యక్తని ఏ వాహనం లేకుండానే వారిని తెలంగాణకు సాగనంపిన ఘన చరిత్ర కలిగిన జగన్‌కి తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించి అర్హత లేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు దుర్మార్గమని, ప్రజలు ఈ భారాన్ని మోయలేని పరిస్థితుల్లో ఉన్నారని, విద్యుత్ చార్జీలు తగ్గించెంతవారకు వరకూ జనసేన పార్టీ పోరాటం చేస్తుందని, ఒక్క అవకాశం ఇచ్చినందుకు ప్రజలు తగిన మూల్యం చెల్లించుకున్నారని, రాష్ట్రంలో అనేక రకాలైన పన్నులు ప్రజలపై వేసి భారాలు మోపుతున్నారని, ప్రజావ్యతిరేక విధానాలు పన్నుల భారాలు మోపుతున్న వైసీపీకి అతి తొందరలోనే అధికారం దూరమవుతుందని హెచ్చరించారు. విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి మోబినా మాట్లాడుతూ జగన్ పాలనలో మహిళలు పన్నుల భారాన్ని మోయలేక పోతున్నారని, ప్రతి ఏడాది విద్యుత్ చార్జీల మోత మోగిస్తున్నారని, ఎండాకాలంలో ఫ్యాన్ వేసుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదని, జగన్ వేసే పనులకు ఇకనుంచి ఇంటిల్లపాది పనిచేసే దుర్భర పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయకపోతే మహిళలు జగన్ ప్రభుత్వాన్ని దించడం ఖాయమన్నారు. విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి డి.నాగేష్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు దుర్మార్గమని, పేద సామాన్య వర్గాలు కట్ట లేనివిధంగా భారాలు మోయలేనంతగా ఈ విద్యుత్ ఛార్జీల పెంపు ఉందని, తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు విధించిన ట్రూ చార్జీలు, మార్చిన స్లాబ్ లను రద్దు చేయకపోతే ఉపేక్షించేది లేదని, రద్దు చేసేంతవరకు ఈ ఉద్యమం ఆగదని జనసేన పార్టీ పేద సామాన్య వర్గం తరపున పోరాడి వారికి న్యాయం చేస్తుందన్నారు. కృష్ణా–పెన్నా మహిళా కమిటీ సభ్యులు రావి సౌజన్య మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీల తక్షణమే రద్దు చేయాలని, పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు వైసీపీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం అవుతుందని ఈ ప్రభుత్వం పతనం అవుతుందని హెచ్చరించారు. కృష్ణా–పెన్నా మహిళా కమిటీ సభ్యులు మల్లెపు.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు సామాన్య ప్రజల జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తోందని, ప్రతి కుటుంబం పై ఈ భారం తీవ్రమైన ప్రభావం చూపుతుందని సామాన్యుడు ఏవిధంగా ముప్పై యూనిట్లతో ఇకనుంచి విద్యుత్ వినియోగించాలో జగన్ ప్రజలకు వివరించాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించకపోతే పవన్ కళ్యాణ్ ప్రజా ఉద్యమంతో ఈ ప్రభుత్వం పతనం శాసిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, రాష్ట్ర చేనేత కార్యదర్శి నెమల సంజీవరావు, నగర ఉపాధ్యక్షులు వెన్నా శివ శంకర్, కమలా రామనాథం, నగర కార్యదర్శిలు శనివారపు. శివ, బొట్ట సాయి కుమార్, కొర్ర గంజి వెంకటరమణ, వేవిన్ నాగరాజు, పులసి దుర్గా రాణి, పాల రజిని, ఆలియా బేగం, సంయుక్త కార్యదర్శులు ఎస్.నరేష్, ఆకారపు విజయ్ కుమారి, డివిజన్ అధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు, రెడ్డి పల్లి గంగాధర్, బొమ్మ రాంబాబు, సిగినం శెట్టి రాము, ఏలూరు శరత్, జల్లి రమేష్, దోమకొండ మేరీ, వేముల వెంకటేష్, హరి ప్రసాద్, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు, రేవడి రమాదేవి, శివరామ కృష్ణ, పుల్లారావు, తమ్మెన రఘుబాబు, నగర అధికార ప్రతినిధులు, ఎస్కే గయ్యసుద్దిన్, ఎం. తిరుపతి నాయుడు, సయ్యద్ అబ్దుల్ నజీబ్ ముఖ్య నాయకులు స్టాలిన్, బావి శెట్టిశ్రీను, రాజా నాయుడు, మరుపిళ్ళా చిన్నారావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు. ధర్నా ముగించిన అనంతరం నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత, విజయవాడ నగర ఉపాధ్యక్షులు వెన్న. శివశంకర్, కామల్లా సోమనాథం నగర ప్రధాన కార్యదర్శి డి నాగేష్, నగర కార్యదర్శి శనివారపు.శివ, 39వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు.సాయి శరత్, 50వ డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి, గంగా తదితరులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ శ్రీనివాస రెడ్డికి పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.

## జనసేన నిరసనకు తరలి వెళ్ళిన పార్టీ శ్రేణులు

**వినుకొండ, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం భారీ గా పెంచిన విద్యుత్ ధరలకు నిరసనగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన శ్రేణులు జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలియజేసారు. నిరసన కార్యక్రమానికి వినుకొండ నుంచి నిస్సంకర శ్రీనివాసరావు అధర్యం పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుంటూరు జనసేన పార్టీ ఆఫిస్ నుండి భారీ ర్యాలీ తో కలెక్టర్ ఆఫీసు వద్దకు చేరుకోని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్, వినుకొండ నియోజకవర్గ నాయకులు అడపాల అనీల్, అసా మనోహర్, గండి కోట మణికంఠ, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడ పార్టీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు పొట్నూరి. శ్రీనివాసరావు, ఏలూరు. సాయి శరత్, కె ఎస్ ఎన్ మూర్తి, నూనె సోమశేఖర్, రాజా నాయుడు, రామ నాయుడు ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిపతి శని అయి వున్నందున ఈ ఏడాది కూడా ప్రజలకు కష్టాలు ఇబ్బందులు తప్పవని, సకాలంలో వర్షాలు కురిసినా పంటలు పెరిగిన ధరల మాత్రం విపరీతంగా పెరుగుతాయని, జనసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ విపరీతంగా పెరుగుతోందని, ప్రజలకు పవన్ కళ్యాణ్‌పై పట్ల సంపూర్ణ విశ్వాసం ఏర్పడుతుందని, జనసేన పార్టీ ప్రజల్లో మరింత విశ్వాసాన్ని చూరగొంటుదని తెలిపారు. తద్వారా పార్టీ నాయకులకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో మహేష్ కి రాజ్యపూజ్యం బాగా పెరుగుతుందని ఆదాయం బాగా ఉంటుందని ప్రజల్లో

## సిద్దవటం గ్రామ సమస్యలను పరిష్కరించాలి

**కడప (జనస్వరం) :** సిద్ధవటం గ్రామ పంచాయతీలో విపరీతంగా పెరిగిపోయిన కోతులను పట్టుకొని అడవిలో వదలమని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే కూలిపోయిన సిద్ధవటం కోట గోడను నిర్మించి కోటను అభివృద్ధి చేయాలని కలెక్టర్ గారిని కోరడమైనది. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రాజేష్, సిద్ధవటం గ్రామ పంచాయతీ 12వవార్డు నెంబర్ ఆవుల నాగరాజు 11వవార్డు నెంబర్ పసుపులేటి కళ్యాణ్ పాల్గొన్నారు.

## విజయవాడ 47వ డివిజన్లో మజ్జిగ పంపిణీ



విజయవాడ, (జనస్వరం) : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు వెంపల్లి. గౌరీశంకర్ అధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బం గా గౌరీ శంకర్ మాట్లాడుతూ రోజురోజుకీ ఎండ తీవ్రత పెరుగుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావొద్దని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుం టున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణ యంపై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జనసేన నాయకులు, జనసైనికులు నిరసన తెలియజేస్తూన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజే శారు. ఎవరు ఎటువంటి అవాంతరాలు సృష్టించిన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. డివిజన్లోని ప్రతి ఒక్కరికి తాము అందుబాటులో ఉంటామన్నారు. డివిజన్ సంయుక్త కార్యదర్శు లు పడాల రాంబాబు, గొకాడ ఉమాశంకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెవుల శ్రీనివాస్ బాబు, పొట్నూరి శివశంకర్, బంటుమిల్లి రాంబాబు, మలమంటి ఆంజనేయులు, అప్పారావు, పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా నర్సీపట్నంలో జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ



**నర్సీపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ నర్సీపట్నం మున్సిపాలిటీలో గల టౌన్ 8వ వార్డు నందు నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజనా వీర సూర్య చంద్ర ముఖ్య అతిథిగా 9వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి అద్దేపల్లి సౌజన్య సమక్షంలో నర్సీపట్నం టౌన్ నాయకులు కొత్తకోట రామ శేఖర్, ఎనిమిదో వార్డ్ టీం ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమంలో ఉగాది సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ మన సంప్రదాయం ప్రకారం ఉగాది రోజున భవిష్యత్ కాలంలో బాగుండేలాగా కార్యక్రమం ప్రారంభిస్తాం అదే కోవలో 2024 సంవత్సరంలో జనసేన జెండా ఎగిరే విధంగా మా నర్సీపట్నం నియోజకవర్గంలో టౌన్‌లో ఉన్నటువంటి అన్ని వార్డులలో కూడా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎనిమిదో వార్డు నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే తొమ్మిదో వార్డ్‌లో విజయం సాధించి మున్సిపాలిటీలో జనసేన గళం వినిపిస్తున్నమని రాబోయే రోజులలో 28 వార్డ్ లో కూడా జనసేన జెండా ఎగిరే విధంగా ప్రయత్నం ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి కొత్తకోట రామ శేఖర్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికలలో అతి స్వల్ప తేడాతో పరాజయం పాలైన 8వ వార్డు వచ్చే ఎన్నికలలో విజయం సాధించి తీరుతాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం రూరల్ అధ్యక్షుడు ఊడి చక్రవర్తి, ప్రగాఢ ప్రవీణ్, దేశెట్టి సూర్య భూమి, విజయ్, వాసు, పెనుపోతుల నాగు, గూడెపు తాతబాబు, బైన మురళి, అల్లు నరేష్, నాతవరం మండల అధ్యక్షుడు దొర బాబు, దేశెట్టి వెంకటేష్, పవన్, హర్ష, శ్రీకాంత్, ఉగ్గిన గణేష్, సంతోష్, లక్ష్మణ్, నరసింగ్ పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

- లేదంటే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం
- పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప
- గంగాధర నెల్లూరు జనసేనపార్టీ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్



**వెదురుకుప్పం, (జనస్వరం) :** మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అసెంబ్లీలో మాట్లాడుతూ ఉదాహరణగా వెదురుకుప్పం మండల కేంద్రంలోనే రెవెన్యూ వ్యవస్థలో అవకతవకలు జరిగినట్లు దీని పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి చేత సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని మీరే నన్ను శభాష్ అంటారని తెలిపారు. అయితే ఒక స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆ తర్వాత రెవెన్యూ సమస్యలను తుంగలో తొక్కారు. జనసేన పార్టీ రైతులకు అండగా ఉండి వెదురుకుప్పం మండలంలో జరిగిన రెవెన్యూ అవకతవకలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్ డి వోలు సమగ్ర విచారణ జరిపి, స్వయంగా పర్యవేక్షించి మండలంలోని రైతులకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. తొందరలో ఈ సమస్యలు పరిష్కరించకపోతే మండల తహశీల్దార్ ఆఫీస్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని హెచ్చరించారు. 20 సంవత్సరాలుగా రైతుల గోడు పట్టించుకోవడం లేదని ఆఫీసుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేక రైతులు గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పక్షపాతి జగన్ రెడ్డి అని చెప్పిన మాటలు ఉత్తిత్తి మాటలని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవ తీసుకుని అన్ని మండలాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలపై తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరుపేదల పక్షపాతిగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిలబడతారని, కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులతో కలిసి డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి సతీష్, జనసేన సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవా, ఐటీ సెల్ సురేంద్ర రెడ్డి, వివిధ పంచాయతీల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి నిర్మించాలి




**మంగళగిరి (జనస్వరం) :** చిర్రావూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వద్ద మరుగుదొడ్డి సౌకర్యం లేనందున జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం గ్రామ సమస్యల పరిష్కారంలో భాగంగా చర్చించారు. మంగళగిరి నియోజకవర్గం ఇంఛార్జి, రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మెన్ చిల్లపల్లి శ్రీనివాస్ నెలరోజుల్లో అధికార పార్టీ వారు ఈ సమస్యని పరిష్కరించకపోతే జనసేన పార్టీ ఈ సమస్యని సొంత విరాళాలతో పరిష్కరిస్తుంది అని హామీ ఇచ్చారు. అందులో భాగంగా చిర్రావూరు సచివాలయం సెక్రటరీకి జనసేన గ్రామ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సచివాలయం సెక్రటరీ 15 రోజుల్లో ఈ సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల కుటుంబానికీ ఆర్థిక సాయం

**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు పంట నష్టాల.. అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరం. అన్నపూర్ణ లాంటి గోదావరి జిల్లాల్లోనే 80 కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. అంటే సాగును నమ్ముకొన్నవారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం అవుతోంది. ఉగాది పూట ఆ కుటుంబాలు దుఖంతో, బాధతో ఉండకూడదు. వారికి కొంతైనా ఊరటను ఇవ్వాలి అనే ఉద్దేశంతో జనసేన పక్షాన ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించాం. ఒక్కో కుటుంబానికీ రూ.లక్ష రూపాయలు జనసేన ఆర్థిక సహాయం అందచేస్తుంది. ఆ రైతు కుటుంబాలలోని పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు కొంతైనా అండ ఇవ్వాలనే రూ.లక్ష సాయం చేస్తున్నాం. త్వరలోనే ప్రతి కుటుంబాన్నీ పరామర్శిస్తాను. ఆర్థిక సాయం అందించే ప్రక్రియ కూడా మొదలవుతుంది.మనం ఈ రోజు తినే తిండి గింజల్లో 80శాతం కౌలు రైతుల కాయకష్టం వల్ల పండినవే. అలాంటి కౌలు రైతుల బాధల గురించి తెలుసుకొంటుంటే హృదయం ద్రవిస్తుంది. కౌలు రైతుకు నిబంధనల పేరుతో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందటంలేదు. సాగు చేసుకొంటే రుణం ఇవ్వరు.పంట నష్టపోతే పరిహారం ఇవ్వరు. ఆత్మహత్య చేసుకున్నవారికీ ఆర్థిక సాయం అందించడంలేదు. కనీసం అధికారులు కూడా పరామర్శించి విచారించరు.



## జనసైనికుల పోరాటం - రుషింగి - కిమ్మి వంతెన నిర్మాణ పనులు వేగవంతం





**రాజాం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, వంగర మండలం జనసైనికుల ఆహ్వానం మేరకు జనసేన రాజాం నియోజకవర్గం నాయకులు ఎన్ని రాజు వంగర మండలంలో పలు ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించడానికి సుడిగాలి పర్యటన చేయడం జరిగింది. ఆ పర్యటనలో భాగంగా రుషింగి – కిమ్మి వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్న సమయంలో ఎన్ని రాజు జనసైనికులతో చేసిన పోరాట ఫలితంగా రుషింగి గ్రామంలో వంతెన నిర్మాణ పనులు త్వరితగతిన తేది 2-4-2022 శుక్రవారం నాడు ప్రారంభించటం జరిగింది. ఇలాంటి సమస్యకు పరిష్కారం తీసుకు రావటం జనసేన పార్టీ వల్ల సాధ్యమవుతుంది అని రాజాం నియోజకవర్గం నాయకులు ఎన్ని రాజు ఆధ్వర్యంలో జనసైనికుల సహకారంతో నిరూపించటం జరిగింది. ఈ సందర్భంగా రుషింగి – కిమ్మి గ్రామస్తులు భవిష్యత్తులో రాజాం నియోజకవర్గంలో ఎన్ని రాజు నాయకత్వంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో జెండా ఎగరడం ఖాయమని తమ సంతోషాన్ని వ్యక్త పరచటం జరిగింది. ఇదే స్ఫూర్తితో రాజాం నియోజకవర్గంలో జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, స్థానిక నియోజకవర్గ ప్రజలు జనసేన పార్టీ ప్రభుత్వ స్థాపన లక్ష్యంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేసారు.

## నాడు - నేడు అంటే కేవలం బిల్డింగులు కట్టి వాటిలో బల్లలు వేస్తే సరిపోతుందా..?



**ఆలూరు (జనస్వరం) :** కర్నూలు జిల్లా, ఆలూరు మండలం, హులేబీడు గ్రామంలో ఉన్న ఆర్‌సీఎం పాఠశాలకి వెళ్లి అక్కడి పరిస్థితి గురించి ఆలూరు జనసేన మండల నాయకులు రంజిత్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో చాలా ప్రాథమిక పాఠశాలలో పరిమితికి మించిన విద్యార్థులు ఉన్నారు. వారందరికి గాను ఒక ఉపాధ్యాయుడితో బోధన జరుగుతుంది. అలా బోధన చేయలేక చాలామంది ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. మీరు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయుల నియామకం జరగాలి. ఉపాధ్యాయుల కొరత తీర్చి విద్యార్థులకు అండగా ఉండాలి. మంచి విద్య విద్యార్థులకు అందినప్పుడు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు వ్యవస్థ పరిపూర్ణం అవుతుంది. లేకపోతే బిల్డింగ్ లకు మంచి రంగులు వేసుకోవడానికి మాత్రమే పనికొస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఛత్రపతి, మున్నీర్, యశోద్, మున్నా, రాజ్ కుమార్, హనుమంతు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమస్యలపై నిలదీసిన అద్దేపల్లి సౌజన్య



**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్యకౌన్సిల్ మీటింగ్‌లో మున్సిపాలిటీలో ఉన్న అన్ని సమస్యలపై నిలదీయడం జరిగింది. చెత్త పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ చెత్తని శుభ్రం చేయడంలో లేదని వాపోయారు. ఎన్ని సార్లు చెప్పిన సమస్యలుపై స్పందించని అధికార యంత్రాంగం ఇప్పటికి అయిన స్పందించి త్వరగా సమస్యలు పరిస్కారం చేయాలని తెలిపారు. తదనంతరం మున్సిపల్ కమిషనర్ ని కలిసి కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, టౌన్ ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్ కౌన్సిల్ మీటింగ్ లో పెట్టిన ఎజెండా, వాటి అకౌంట్స్ లో జరుగుతున్న అవకతవకలపై నిలదీశారు. మాకు పూర్తి వివరాలతో తెలియపర్చాలి అని ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. దీనిపై తొందరలో వివరణ ఇవ్వాలని కోరడం జరిగింది.

## పేద మహిళ రైతుల వ్యవసాయానికి 15 ఎకరాల భూమిని కేటాయించిన పెండ్యాల శ్రీలత



**శింగనమల, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు వారి ఆదేశాల మేరకు మహిళ సాధికారత వారు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి జనసేన పార్టీ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యులు కృషిచేయాలని పేర్కొన్నారు. అందులో భాగంగా రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండలంలోని గంగనపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకుని అందులో ఉన్న చిన్న, సన్నకారు రైతు కూలీలను ఏకం చేసి వారికి సంవత్సరానికి 75 వేల నుండి 1 లక్ష రూపాయల ఆదాయం వచ్చే విధంగా 15 ఎకరాల భూమిని స్వయంగా పెండ్యాల శ్రీలత వారికోసం ఏర్పాటుచేసి సేంద్రి య పద్ధతుల్లో వ్యవసాయం చేపిస్తున్నారు. ఇందు లో భాగంగా 15 ఎకరాల భూమిని అరటి, టమో టా, బెండ ఇతర పంటలను సాగుచేసే విధంగా వారికి భూమి, పెట్టుబడికి ఆర్థిక సహాయం అందించి మహిళల ఆదాయం పెంపొందే విధంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి మహిళలు అంటే అమితమైన గౌరవం ఉందని వారు మహిళల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటారని అందులో భాగంగానే ఈ రోజు మాకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి పనులను జనసేన పార్టీ చేస్తుందని ఇటువంటి గొప్ప అవకాశం కల్పించిన మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి, అనంతపురం జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయడు, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, నగర కార్యదర్శి అంజి, నాయకులు కొండిశెట్టి ప్రవీణ్, గురుప్రసాద్, దండు హరీష్, మధు గ్రామరైతులు, వీర మహిళలు, జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పల్లె-పల్లెకి జనసేన

**మాడుగుల, (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి జోరందుకున్న వలసలు. చిడికాడ మండలంలో తంగుడుపల్లి గ్రామంలో అనేక మంది వైసీపీ, టీడీపీ కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. పల్లె- పల్లెకి జనసేన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ నాయకులు గుమ్మడి శ్రీరామ్ ఇంటి ఇంటికి తిరిగి పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను, జనసేన పార్టీ హామీలను వివరించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. మాడుగులలో 2024 ఎన్నికలలో జనసేన జెండా ఎగురుతుంది అని ప్రజలు, జనసైనికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎస్పీఓలను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం బాధాకరం

### జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు



**అవనిగడ్డ (జనస్వరం) :** సరిహద్దుల్లో మద్యం, గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు విధులు నిర్వహిస్తున్న ఎస్పీవోలను తొలగిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేయటం చాలా బాధాకరమని అవనిగడ్డ జనసేనపార్టీ నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు ఖండించారు. ఏప్రిల్ 1 నుంచి ఎస్పీవోలను తొలగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ మద్యం షాపులు నుండి సాయంత్రంకు బార్‌లకు, గ్రామాలకు చేరిపోతున్నది. బెల్ట్ షాపులు లేవు అన్న పేరేగాని అంతకన్నా ఎక్కువుగా అక్రమ మద్యం వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో షాపులు ద్వారా అమ్మే దానికన్నా బయట గ్రామాలలో ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఎస్పీఓలను రద్దు చెయ్యటం వలన గ్రామాలలో అక్రమ మద్యం ఏరులు అయ్యి పారుతుంది. నిరుపేద కుటుంబాలు రోడ్డును పడే పరిస్థితి కనపడుతుంది. రాష్ట్ర సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటక్షన్ ఆఫీసర్ను (ఎస్పీఓ) తొలగిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చెయ్యటంలో ప్రభుత్వం పునరాలోచన చెయ్యాలి. అయితే కొన్ని నెలలుగా తమకు వేతనం ఇవ్వటం లేదని సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ నేప థ్యంలో వీరిని తొలగించటం చర్చనీయాంశం గా మారింది. కాబట్టి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ విషయంలో పునరాలోచన చెయాలని జనసేన పార్టీ తరుపున ప్రభుత్వంను అధికారులను కోరుచున్నామన్నారు.

## జనసేనలో చేరిన సీనియర్ లాయర్ ముక్కు సత్యవంతుడు

**తిరుపతి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు పార్టీ యొక్క సిద్ధాంతాలు ఇష్టపడి భవిష్యత్ తరాలకు మేలు జరగాలి అంటే పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని నమ్మి తిరుపతి ప్రెస్ క్లబ్‌లో చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో తిరుపతి సిటీ సీనియర్ లాయర్ ముక్కు సత్యవంతుడు జనసేన పార్టీలోకి కండువా కప్పుకొని చేరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు పి.ఆనంద్, మనోహర్ దేవర, జిల్లా సీనియర్ నాయకులు కృష్ణయ్య, జిల్లా యువనాయకులు పార్థు, సుమన్ రాయల్, మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీ పార్టీల ఆక్రమాల గూర్చి అధికారులకు విన్నవించిన రాజంపేట జనసేన నాయకులు

**రాజంపేట (జనస్వరం) :** వైసీపీ వారు గుడిని గుడిలో వున్న లింగాన్ని మింగుతుంటే ఈ టీడీపీ వారు దేవాలయాల పక్కన భూములు ఆక్రమించి పార్టీ ఆఫీసు కొరకు శంఖుస్థాపన చేస్తున్నారు. ఈ రెండు పార్టీ లు కూడ దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు న్యాయం చేసేదేమి లేదని రాజంపేట జనసేన నాయకులు అన్నారు. సిద్ధవటంలో శ్రీకృష్ణదేవరాయల హయాంలో శ్రీ రంగనాథ స్వామి వుంది. అక్కడ చుట్టు పక్కల ఖాళీ స్థలం వుంటే అక్కడ దైవ భజనలకు పార్కింగ్ కు ఉపయోగించేవారు. కానీ ఇపుడు టీడీపీ వారు 50 సెంట్లు ఆక్రమించి సర్వే నంబరు 404, 405 పేరు మీద అనుసందాన పత్రవ పుట్టించి 20సెంట్లలలో టీడీపీ ఆఫీసు కడుతున్నారు. పక్కనే విద్యార్థుల హాస్టల్ కూడ వుంది. గుడి, పాఠశాలలకు 100 మీటర్ల దూరం వరకు రాజకీయ పార్టీ ఆఫీసు పెట్టకూడదు అనే జ్ఞానం లేకుండా పార్టీ ఆఫీసు ఏర్పాటు చేయడం ఎంతవరకు న్యాయం అని మండల %వీ=ూ% గారికి సిద్ధవటం మండల జనసేన నాయకులు కొట్టే వెంకట రాజేష్ ఆధ్యర్యంలో వినతిపత్రం అందించి టీడీపీ వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మీరు త్వరగా పరిష్కరించకపోతే గ్రామ ప్రజల కోసం పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు చేస్తామని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీని కలిసిన చెరుకు రైతులు



**కాకినాడ, (జనస్వరం) :** తుని నియోజకవర్గనికి చెందిన కొంతమంది చెరకు రైతులు సమస్యలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి తెలియ చేయాలనీ కోరుతూ సూరంపాలెం చెరకు రైతులు కాకినాడలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీని కలిసి వారి సమస్యలను తెలియజేశారు. నానాజీ రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకుని ఈ సమస్యను పార్టీ పెద్దలదృష్టికి తీసుకువెళ్తానని వారికి హామీ ఇచ్చారు. విశాఖ జిల్లా పాయక రావుపేట ప్రాంతంలో గల తాండవ షుగర్ ఫ్యాక్టరీకి తూర్పుగోదావరి జిల్లా లోని ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల పాయకరావుపేట, నర్సీపట్నం ప్రాంతా లకి చెందిన సుమారు 4000 మంది రైతులకు 18 నెలల నుండి 8 కోట్ల బకాయిలు చెల్లించాల్సివుంది. అంతే కాకుండా ఇప్పుడు రైతు లదగ్గర నుండి చెరకు పంటను తీసుకోవడం లేదు. దానివల్ల దూర ప్రాంతానికి తక్కువ ధరకి తీసుకువెళ్తున్నారు. దానివలన రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. రాష్ట్ర కోపరేటివ్ మంత్రి దీనిపై సమగ్ర విచారణ చేసి చెరకు రైతులకు న్యాయం చేయాలని, వ్యవసాయ శాఖకు ఎలాగూ న్యాయం చేయలేదు. కనీసం చెరకు రైతులని ఆదుకోవాలని జనసేనపార్టీ తరుపున పంతం నానాజీ డిమాండ్ చేశారు.

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు, నాయకులు

**గుడివాడ (జనస్వరం) :** గుడివాడ కంకిపాడు రోడ్డు గుంతలమయం కావడంతో ఆర్టీసీ బస్సు వాహనదారుడిని ఢీ కొనడంతో ఇద్దరు వాహనదారులు మృతి చెందడం జరిగింది. స్థానిక జనసేన నాయకులు జనసేన నాయకులు గుడివాడ రామకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని అధికారులకు జనసేనపార్టీ ద్వారా విన్నవించుకున్నాం. అయినా ఫలితం లేకుండా పోయింది. నియోజకవర్గం నుండి మంత్రి స్థాయి నాయకుడు ఉన్నా ఫలితం లేదు. ఎన్నోసార్లు అధికారులను, నాయకులను హెచ్చరించినా పట్టించుకోవట్లేదు. ఈ రహదారి గూండా నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. అయినా వారిలో చలనం కనిపించట్లేదు. ఆ రోడ్డును మరమ్మతులు చేయాలని మోకాలు మీద నిరసన చేస్తూ సంతకాలు సేకరించి అధికారులకు, రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి వినతి పత్రం అందజేసామని అన్నారు. ప్రభుత్వం తొందరగా చర్యలు తీసుకొని రహదారికి మరమ్మత్తులు వేయకపోతే జనసేన పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## జనసేన పోరాటం ఆగదు

**అనపర్తి, (జనస్వరం) :** 2019లో రాష్ట్రం మొత్తం 90 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారికి ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు భరోసా కల్పించలేదు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల ప్రకారం బాధిత రైతు కుటుంబాలను తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుల కందుల దుర్గేష్ నేతృత్వంలో అనపర్తి నియోజకవర్గ జనసేన నాయకులు రైతుల కుటుంబాలను పరామర్శించి వారికి న్యాయం జరిగే వరకూ జనసేనపార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. అదే విధంగా అనపర్తి నియోజకవర్గంలో అనపర్తి గ్రామంలో ద్వారంపూడి నర్సిరెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. జనసేన నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, వారి దగ్గర నుంచి ఆధారాలను ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్ తీసుకొని జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ కి నివేదిక ఇవ్వనున్నారు. అలాగే నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.

## చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసిన యూ 1 రిజర్వడ్ జోన్ రైతులు



**మంగళగిరి (జనస్వరం) :** మంగళగిరి జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ చేనేత వికాస విభాగ చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాస రావుని కలిసిన తాడేపల్లి నగర పరిధిలో ఉన్న (యూ1 రిజర్వడ్ జోన్) రైతులు. రైతులు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న టిడిపి (యూ1 రిజర్వడ్ జోన్) ప్రకటించింది. అప్పుడు మన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ గారికి చెబితే మన పార్టీ అధికారంలోకి రాగానే తొలగి చేద్దామని చెప్పారు. మళ్లీ ఆయన గెలుపుకు ఎంతో కృషి చేసాము. వైసీపీ అధికారంలోకి వచ్చి 3 సంవ త్సరాలు అవుతున్నా కానీ ఎమ్మెల్యే ని అడుగుతుంటే రేపు చేద్దాం ఎల్లుండి చేద్దాం అని చెబుతున్నారు. రైతులకు తోడుగా ఉంటానని (యూ1 రిజర్వుడ్ జోన్) ఎత్తేసే వరకు ప్రభుత్వంతో పోరాడతామని రైతులకు అండగా ఉంటా మని చిల్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దొంతి రెడ్డి సాంబిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, తులసి బాస్, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు (ఎస్ఎన్ఆర్), గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, బల్ల ఉమామహేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె- పల్లెకి జనసేన

**మాడుగుల (జనస్వరం) :** దేవరాపల్లి మండలంలో నాగయ్యపేట పంచాయితీ, శివారు సీతంపేట గ్రామంలో జనసేన పార్టీ గ్రామ గ్రామాన జనసేనపార్టీ పూర్తిస్థాయిలో బలోపేతం కావాలని "పల్లె- పల్లెకి జనసేన" కార్యక్రమంలో భాగంగా మాడుగుల నియోజకర్గం జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యకమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు. గుమ్మడి శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఆధికారంలో రాక మందు ప్రజలకు మాయ మాటలు చెప్పి ఉచిత పథకాలు పేరుతో ఈ రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో నేలమట్టం చేసిందన్నారు. వైసీపీపార్టీకి ఓట్లు వేసిన బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీ ప్రజలని 20 సంవత్సరాలు వెనకకు నెట్టేసారని, వారిని మోసం చేసి ఇచ్చిన హామీలు తుంగలోకి తోక్కేసారన్నారు. నవరత్నాల పేరుతో లక్షలు కోట్లు అప్పు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్యాడ కన్నాబాబు, కట్టా ఈశ్వరావు, కొమ్మోజు సాయి, పరవాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకూ మరింత బలపడుతున్న జనసేన



**కర్నూలు (జనస్వరం) :** పెద్దమ్మ అమ్మ వారి దేవర సందర్భంగా జనసేన ఇంచార్జ్ తేర్నేకల్ ఎం. వెంకప్పకి ఘన స్వాగతం పలికిన నెల్లిబండ గ్రామ ప్రజలు. దేవనకొండ మండలంలోని నెల్లిబండ గ్రామ దేవత పెద్దమ్మ అమ్మ వారి ఆలయ నిర్మాణానికి రూ. 25,000 వెంకప్ప అందించారు. అనంతరం పెద్దమ్మ అవ్వ దేవర సందర్భంగా వెంకప్ప అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవాలయ నిర్మాణం కొరకు రూ. 25,000లు చెక్కును గ్రామ పెద్దలకు/ఆలయ కమిటీ వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిబండ గ్రామ పెద్దలు, మండల నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడికి ఆర్థిక సాయం



**నరసరావుపేట, (జనస్వరం) :** దొండపాడు గ్రామంలో నివసిస్తున్న జనసేన నాయకులు లక్ష్మీనారాయణ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ జిలానీ ఆధ్వ ర్యంలో జనసేన పార్టీ తరఫున 33 వేల రూపాయలు నగదు, క్వింటా బియ్యం, 20 కేజీల నూనె, పండ్లు కూరగాయలు లక్ష్మీనారాయణకు అందించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టౌన్ ప్రసిడెంట్ జీవీఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజా. భరత్, జిల్లా నాయకులు బెల్లంకొండ ఈశ్వర్, మండల ప్రసి డెంట్ గోవిందు, యద్ధల. శ్రీను, రామిశెట్టి రామకృష్ణ, అల్లా.శ్రీను, పమిడీ పాడు. శ్రీను, హనుమంతు, మస్తాన్(ములకలురు) జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చింపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**జగ్గయ్యపేట (జనస్వరం) :** కంభంపాడు, దాములూరు, నందిగామ నియోజకవర్గంలో కేసరా, చందర్లపాడు, ముప్పాలా తదితర గ్రామాలలో గుర్తుతెలియని దుండగులు జనసేన పార్టీ ఫ్లెక్సీలు చింపుతున్నారు. అలాంటి వారిపై సమగ్ర విచారణ జరిపించి వారిని కఠినంగా శిక్షించాలని జగ్గయ్యపేట నియోజకవర్గం దాములూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ తరువాత నందిగామ డీఎస్పీకి, నందిగామ సీఐ కనకరాజుకి వినతిపత్రం అందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుల బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ, జగ్గయ్యపేట, నందిగామ జనసైనికులు పాల్గొన్నారు.

